



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## 5రోజుల్లో 10 లక్షల మందికి ఆహారాన్ని అందించాం-అక్షయపాత్ర



**ఆమరావతి:సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద బాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ, గుంటూరు ప్రెసిడెంట్ వంశీదాస ప్రభు చెప్పారు. దివీస్ ల్యాబ్, ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో బాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు, ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా .. దానిని బాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.


సంపుటి : 23 | సంచిక : 170 ది. 07-09-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల: రూ. 1/-


# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటాయి

- జరిగిన పంట నష్టాన్ని ప్రత్యక్షంగా చూశాను.. ఐ రైతులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దు.. ధైర్యంగా ఉండండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ - కేంద్ర మంత్రి ముందు తమ గోడును వెళ్ళబోసుకున్న రైతులు

**గన్నవరం, సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** రైతులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని, జరిగిన పంట నష్టం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం ఆయన గన్నవరం మండలంలోని కేసరపల్లిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి, ఎస్ వి ఎల్ లైలా గ్రీన్ మెడోస్ ప్రవేశ మార్గంలోని తోరణం వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ముందుగా ఆయన, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై సత్యనారాయణ చౌదరి, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్ రావు లతో కలిసి ముంపు బారిన పడిన పంట పొలాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ క్రమంలో కేసరపల్లి గ్రామానికి చెందిన పలగాని శ్రీనివాసరావు మంత్రి ముందు తన గోడును వెళ్ళబోసుకుంటూ తాను 30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ఎంటీయు 1318, ఎంటీయు 1061 వరి రకాలను సాగు చేశానని, అయితే నడుములోతు బుడమేరు వరదతో పంట పూర్తిగా మునిగిపోయి కుళ్ళిపోయిందని వేదనతో వరి దుబ్బులను మంత్రికి చూపించాడు. సాధారణంగా ఎకరానికి 35 నుంచి 40 బస్తాల దిగుబడి వస్తుందని, పెట్టుబడి పోను ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు తెలిపారు. భూయజమానికి ఎకరానికి రూ.15 వేలు కౌలు ముందుగానే చెల్లిస్తామన్నారు. అదేవిధంగా మరో రైతు చదలవాడ కృష్ణారావు మాట్లాడుతూ తాను 10 ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నానని, పంట మొత్తం వరదలకు పూర్తిగా నీట మునిగి నష్టపోయానని రోదించాడు. తనకు ఇద్దరు ఆడపిల్లలని, పంటలు నష్టపోయి రోడ్డున పడ్డానని, ఎలాగైనా తమను ఆదుకోవాలని కోరారు. విత్తనాలు, ఎరువులు ఇన్పుట్ సబ్సిడీని అందించాలని కోరారు. మంత్రి రైతును అక్కున చేర్చుకుని అన్ని విధాల



ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిదప వారు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల నష్టంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా మునిగిపోయి దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించేందుకు వచ్చానని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా వరి, అరటి, పసుపు, కంద, తమలపాకు, కూరగాయలు తదితర పంటలు తొమ్మిది రోజుల పాటు నీట మునిగి ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లిందని తెలిపారు. తానూ రైతు కుటుంబాన్నించి వచ్చానని, రైతు కష్టాలపై అవగాహన ఉందని అన్నారు. పొలాల్లోని నీరు నాలుగైదు రోజుల్లో బయట పోయి ఉంటే పంట దక్కేందుకు అవకాశం ఉండేదని, కానీ 9 రోజుల పాటు పూర్తిగా నీట మునిగి నష్టపోయిన పంటలను ప్రత్యక్షంగా చూశానన్నారు. గత ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించిన ప్రీమియం చెల్లించకపోవడంతో ప్రస్తుతం అందుకు రైతులు పరిహారాన్ని పొందడానికి అవకాశం లేకుండా పోయిందని, దీనిపై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

- ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదా
- వరద నష్టంపై రేపు సాయంత్రానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక, అనంతరం సమగ్ర నివేదిక పంపిస్తాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశాలు
- యుద్ధప్రాతిపదికన విద్యుత్ ను పునరుద్ధరించాం
- మూడు రోజుల్లో నిత్యావసరాల కిట్లు పంపిణీ పూర్తి చేస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి:సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదా వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారని, వరదలపై విశ్లేషణ చేశారన్నారు. వరద నష్టంపై తక్షణ సాయంగా కేంద్రానికి రేపు సాయంత్రం ప్రాథమిక నివేదిక పంపిస్తామన్నారు. అనంతరం సమగ్ర నివేదిక పంపిస్తామని పేర్కొన్నారు. వరదల వల్ల భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. 15 లక్షల క్యూసెక్కుల నీరు డిశ్చార్జ్ చేయడానికి వీలుగా ప్రకాశం బ్యారేజీని బలోపేతం చేస్తున్నామన్నారు. వరద పరిస్థితి నుంచి సాధారణ పరిస్థితికి తీసుకువచ్చేందుకు తాము ప్రయత్నిస్తుంటే ఈ విపత్కర పరిస్థితుల్లో కొందరు అనవసర రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందాలనుకోవడం సరికాదన్నారు. వరదల వల్ల కలిగిన నష్టానికి గత ప్రభుత్వమే కారణమన్నారు. గతంలో తాను బుడమేరు కాల్వ అభివృద్ధికి సంబంధించి గండ్లు పూడ్చాలని రూ.57 కోట్ల నిధులు విడుదల చేస్తే గత ప్రభుత్వం ఆ అంశాన్ని పక్కకు పెట్టిందన్నారు. గత ప్రభుత్వం ఆనాడు గండ్లు పూడ్చి ఉంటే ప్రస్తుతం ఇబ్బంది ఉండేది కాదన్నారు. విజయవాడలోని భవానీపురం వద్ద రోడ్డుపైకి నీరు రావడాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల లక్షలాది మంది ప్రజలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారన్నారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా పారిశుద్ధ్యం, వైద్య, ఆరోగ్యంపై దృష్టిసారించిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి అగ్నిమాపక యంత్రాలను తీసుకువచ్చి త్వరితగతిన శుభ్రం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తామన్నారు. వీలైనంత త్వరగా పారిశుద్ధ్య ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. బ్లీచింగ్ చేస్తామన్నారు. 206 నీళ్ల ట్యాంకుల ద్వారా 513 ట్రిప్పులు త్రాగునీరు పంపిణీ చేశామన్నారు. 5000 ఇళ్లను శుభ్రం చేశామన్నారు. అవసరమైతే క్లీన్ చేసే యంత్రాలను మరో 300 -400 కొని ఇళ్లను శుభ్రం చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు. నీళ్ల కుళాయిలను సైతం పునరుద్ధరించామన్నారు. మరో రెండు రోజులు ఎవరూ కుళాయిల ద్వారా వచ్చే నీటితో వంటలు గానీ, త్రాగడం చేయవద్దని సూచించారు. స్నానాలు, ఇళ్లు శుభ్రం చేసుకునేందుకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పంపులు మరమ్మతులు చేశాక నీటిని వినియోగించాలని కోరారు. దోమలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. మరిన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ మెడికల్ కిట్ లు అందిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు ఏం చేయాలి ? ఏం చేయకూడదు అన్న అంశాలపై అవగాహన కల్పించేలా 5 లక్షల కరపత్రాలు రూపొందించి పంపిణీ చేశామన్నారు. ఇవాళ వరద ప్రాంతాల ప్రజలతో మూడు అంశాలపై అభిప్రాయ సేకరణ చేశామన్నారు. శానిటేషన్ విషయంలో 72 శాతం, సబ్ మెర్జెన్ పై 73 శాతం, మెడికల్ క్యాంపులపై 72 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీడియాకు వివరించారు. ఎప్పటికప్పుడు సమాచారం అందించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు.

# రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుంది

**కేంద్రం నుంచి తక్షణ సాయంతో పాటు సాయం**

**వైసీపీ ప్రభుత్వ హయాంలో బుడమేరును పట్టించుకోలేదు**

**ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి**

**బీడీసీ గండ్లు పూడ్చివేత పనులను పరిశీలన**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఏపీకి ప్రకృతి విపత్తు వల్ల కలిగిన నష్టం అంచనా వేసిన తర్వాత కేంద్రం నుంచి తక్షణ సాయంతో పాటు దీర్ఘకాలిక సాయం కూడా అందిస్తామని, కేంద్రానికి రాష్ట్రానికి వారధులుగా మేము పనిచేస్తామని పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపార కొండపల్లి శాంతినగర్-కవులూరు గ్రామాల మధ్య బుడమేరు మళ్లింపు కాల్వకు పడిన గండ్ల పూడ్చివేత పనులను ఏపీ జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు,ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఎన్డీఏ మహాకూటమి నేతలు శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ విజయవాడ నగరం, మైలవరం నియోజకవర్గానికి ఇప్పుడు జరిగిన నష్టం ఇంతకు ముందెన్నడూ చూడలేదన్నారు. బుడమేరు మళ్లింపు కాలువకు మూడు చోట్ల భారీ గండ్లు పడ్డాయన్నారు. మరోవైపు కూడా గండ్లు పడ్డాయన్నారు. అందువల్ల విజయవాడ నగరం వరదనీటితో మునిగిందన్నారు. పంట నష్టం కూడా భారీగా జరిగిందన్నారు. ప్రజలు నీటిలో నానుతూ నరకం చూస్తున్నారన్నారు. ఈ సందర్భంలో రాజకీయాలు కాదని, రాష్ట్రం




తిరిగి ఎలా కోలుకోవాలా? అనే విషయంపై ఆలోచించాలని ప్రతిపక్షాలకు సూచించారు. నిన్న పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి చౌహన్ జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృష్టికి తీసుకు వెళ్తారని వెల్లడించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బుడమేరు ఆధునికీకరణ పనులను పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం ఇంత భారీ నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ),బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు (బాల), మాజీ మంత్రి దేవినేని ఉమతదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆదేశాలతో ప్రజలకు అందుబాటులో ఇసుక సమాచారం

**28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,35,957 మెట్రిక్ టన్నుల ఇసుక**

**- రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**



**అమరావతి, సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక వివరాలను ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమీషనర్, గనులు, ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. సీఎం సూచనల మేరకు బుకింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపధ్యంలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. వర్షాకాలం ముగిసిన తురువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదన్నారు. వర్షాలు తగ్గి, రవాణా పరిస్థితులు మెరుగైన తరువాత వివిధ రీచ్ ల నుండి పూర్తి స్థాయిలో సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు. శనివారం నాటికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,35,957 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. శుక్రవారం 12,893 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,009 మంది ధరఖాస్తు చేసుకోగా, 952 ధరఖాస్తుదారులకు 11,739 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. కొన్ని చోట్ల అననుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

## వరద నష్టం అంచనాకు ఇంటర్ మినిస్టీరియల్ టీమ్- కేంద్రం

**ఢిల్లీ:** తెలుగురాష్ట్రాల్లో వరదలపై కేంద్ర హెూంశాఖ ఎక్స్ వేదికగా స్పందించింది. వరద నష్టం అంచనా వేసేందుకు ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు ఏపీ, తెలంగాణకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొంది. వరద ప్రాంతాలకు ఇప్పటికే నిపుణుల బృందం పంపినట్లు తెలిపింది. వరదలు, డ్యామ్‌లు, వాటి భద్రతను కేంద్ర బృందం పరిశీలిస్తుందని చెప్పింది. "తెలంగాణలో 26 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 2 వైమానికదళ హెలికాప్టర్లు ఉన్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తెలంగాణలో 68 మందిని రక్షించాయి. 3,200 మందిని సురక్షితన ప్రాంతాలకు తరలించాయి. ఏపీలో 26 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు 8 వైమానికదళ హెలికాప్టర్లు, 3 నౌకాదళ హెలికాప్టర్లు, డోర్నియల్ ఎయిర్‌క్రాఫ్ట్ సహాయకచర్యలో పాల్గొన్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఏపీలో 350 మందిని కాపాడాయి. 15వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి"అని కేంద్ర హెూంశాఖ ఎక్స్‌లో పేర్కొంది.



## ఎన్టీపీసీ అధికారులకు చుక్కలు చూపించిన మాజీ సర్పంచ్!!

- ఊరు ప్రజల కోసం గట్టిగా పోరాడిన రాజు నాయక్
- ఎట్టకేలకు డిమాండును ఒప్పుకున్న ఆఫీసర్స్



**పెద్దపల్లి/ పాలకుర్తి: సెప్టెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** పట్టపగలే ఎన్టీపీసీ అధికారులకు చుక్కలు చూపించినారు మాజీ సర్పంచ్. వివరాల్లోకి వెళితే..... పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండా గ్రామ ప్రజల కోసం గట్టిగా పోరాడినారు రాజు నాయక్. ఊరి సరిహద్దుల్లో ఎన్ టి పి సి ప్రహరీ గోడ నిర్మిస్తున్న నేపథ్యంలో ప్రహరీ గోడ నిర్మిస్తే గౌడ కులస్తుల కుల వృత్తి ఉపాధి కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదురవుతాయని కనీసం ఒక టూ వీలర్ అయిన వెళ్లేందుకు అణువుగా గోడ నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలతో కలిసి డిమాండ్ చేశారు. అనంతరం ఎన్టిపిసి హెచ్.ఆర్. అధికారితో చర్చలు జరిపి డిమాండును సాధించారు. అనంతరం సమావేశం నుంచి బయటికి వచ్చిన మాజీ సర్పంచ్ రాజు నాయక్ మీడియాతో మాట్లాడుతూ.... ప్రజా ప్రతినిధిగా ఉన్న, లేకున్నా ప్రజల కోసమే పోరాటం ఉంటుంది అని తెలిపారు. గ్రామ ప్రజలకు నష్టం వాటిల్లితే ఎంతటి వారి తోనైనా చట్ట పరంగా తగువు పెట్టుకోవడానికి తాను సిద్ధమని తెలిపారు.



# ఎస్వీ పల్లి లో టి హెచ్ ఆర్ పంపిణి

**పెదన సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా పెదన మండలం ఎస్ వి పల్లి గ్రామంలో పోషకాహార మాసోత్సవాల సందర్భంగా టి హెచ్ ఆర్ ను పంపిణీ చేశారు. ఈనెల ఒకటో తేదీ నుంచి ఈమాసోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా



జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సమగ్ర శిశు అభివృద్ధి పథకం అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నాడు స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారాన్ని గర్భిణీలకు బాలింతలకు పంపిణీ చేశారు. పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అంగన్వాడీ కార్యకర్త గ్రేస్ వివరించారు.

# ఎస్వీ పల్లిలో తాగునీటి బోరు ఏర్పాటు

**పెదన సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** పెదన పెదన మండలం ఎస్వీ



పల్లి గ్రామంలో మరో బోరు తవ్వకం జరిగింది. గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే ఈ బోరును ఏర్పాటు చేసారు. గ్రామస్తులు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి కోరిక మేరకు టిడిపి నాయకుడు యరగని వీరరాఘవులు ఆర్థిక సహకారంతో ఈ బోరును ఏర్పాటు చేశారు. ప్రజలకు ఉ పయోగపడే విధంగానే ఈ బోరులో మంచినీరు పడింది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వీధి దీపం ఆరిందా..! ఇక అంతే సంగతులు..?



**పిఠాపురం,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** పిఠాపురం పట్టణంలో " వీధి దీపాల " నిర్వహణ తీరు అంతంత మాత్రంగా, ఉందనే చెప్పాలి. వీధి దీపం ఒకసారి ఆరిందా..! ఇక అంతే సంగతులు, దాని వెలుగులు మరలా చూడాలంటే ఎన్నో జన్మల పుణ్యం చేసుకోవాల్సిందే. పిఠాపురం మున్సిపాలిటీ అధికారుల విధి నిర్వాహణ తీరు ఏ విధంగా ఉంటుందో..?, ఇటీవల కౌన్సిల్ సమావేశంలో అధికారుల మధ్య జరిగిన ముష్టి యుద్ధం నిదర్శనంగా చెప్పుకోవచ్చు. మున్సిపాలిటీలో కమిషనర్ మాటనే లెక్క చేయని, సంబంధిత విభాగ అధికారులు, ప్రజల మాట ఎక్కడ పట్టించుకుంటారని, పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. డిప్యూటీ సీఎం నియోజకవర్గంలోని, ఒక మున్సిపాలిటీలో పరిస్థితి ఈ విధంగా ఉందంటే, అధికారుల అలసత్వం, ఏ స్థాయిలో ఉందో ..? మనం అర్థం చేసుకోవచ్చు. రోజులు తరబడి వీధి దీపాలు వెలగకపోవడం, ఈ విషయాన్ని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన, సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోవడం, వీధి దీపాల నిర్వాహణ విషయంలో అధికారులు అవలంబిస్తున్న తీరును బట్టబయలు చేస్తున్నాయి. అభివృద్ధి మాట పక్కన పెడితే, కనీస సౌకర్యాలు కల్పించడంలో మున్సిపాలిటీ వెనుకంజలో ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత వీధి దీపాల నిర్వాహణ శాఖ అధికారులు, పట్టణ పరిధిలోని 30 వార్డులలో వెలగని వీధి దీపాలను గుర్తించి, సకాలంలో సమస్యలను పరిష్కరించాలని, వీధి దీపాల సమస్య ప్రజలు చెప్పే వరకు కాకుండా ముందుగా అధికారులు గ్రహించి, వీధి దీపాల వెలుగులను పుర ప్రజలకు అందించాలని పలువురు కోరుకుంటున్నారు.

# ఏ.పి.ఎం.పి.ఏ. తరుపున వరద బాధితులకు సహకారం



**తిరువూరు,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ సూచనల మేరకు ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఎన్.టి.ఆర్.జిల్లా ఉపాధ్యక్షుడు మరకల గోపి ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశయులైన వరద బాధితుల సహాయార్థం 50 కేజీల బియ్యం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరావు కి అందజేయడం జరిగింది. అనంతరం అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం.పి.ఏ. సభ్యులు మారెపోగు రవి ,గడిపర్తి లక్ష్మణ్, బండి వేణు, అమర్నాథ్ తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.






ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి కానుకలు అందజేసిన జవహర్ నగర్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారుక్ **వార్తా ప్రభ, జవహర్ నగర్**

# జేఎన్టీయూకేలో ఘనంగా గురుపూజోత్సవం




**కాకినాడ సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** జెఎన్టియుకె ప్రాంగణంలో గురువారం సెనేట్ హాలు నందు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మరియు జెఎన్టీయుకె యుసిఇకె టీచింగ్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్ జి. మురళీకృష్ణ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, యుసిఇకె ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొ. జీవిఎస్ఆర్. దీక్షితులు, వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొ. ఎం. స్వరూపారాణిలు వేదికనలంకరించారు. ఛీఫ్ ఇంజనీర్ %డ% జెఎన్టియుకె యుసిఇకె టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొ. వి.శ్రీనివాసులు కార్యక్రమానికి అధ్యక్షత వహించి అతిథులకు స్వాగతం పలకగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు."ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు వైవిధ్యభరితంగా బోధిస్తే విద్యార్థి పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తాడన్నారు. విద్యార్థులు ముఖ్యంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులను కూడా గురువులుగా భావించినపుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. తరగతి గది అనేది ఒక ప్రసూతి గది అని, ఆ గదిలోనే విద్యార్థులు జ్ఞానాన్ని సముపార్జిస్తారన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో విజ్ఞానపు వెలుగులను ప్రకాశింపజేసేది గురువులు మాత్రమేనన్నారు. అధ్యాపకులు ఎల్లప్పుడు నైతిక విలువలను పాటిస్తూ సమాజ ఉన్నతికి తోడ్పడాలన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటే మంచి వ్యక్తిత్వం అలవడుతుందన్నారు. రెక్టార్ ప్రొ. కెవి. రమణ మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అధ్యాపకులు కలిసికట్టుగా ఉంటూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం వంటిదన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలోనే అత్యుత్తమ పురస్కారమైన నోబెల్ అవార్డుక్ 27సార్లు నామినేట్ అయ్యారన్నారు. అనంతరం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) నుండి ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన ప్రొ.డి.కోటేశ్వరరావు (సివిల్ ఇంజనీరింగ్), ప్రొ.కె. రవీంద్ర (ఈఈఈ), ప్రొ.ఏ.స్వర్ణకుమారి (మెకానికల్ ఇంజనీరింగ్), డా.కె. రాజశేఖర్ (రుసిఈ), ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి (సిఎస్ఈ), ప్రొ. జీవిఎస్ఆర్. దీక్షితులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు ప్రొ.జి. అబ్బయ్య, ప్రొ. జెవిఆర్. మూర్తిలు అతిథులు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ముందుగా యుసిఇకె సివిల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలులో ఓఎస్ %డ% సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి. కోటేశ్వరరావు అధ్యక్షతన గురుపూజోత్స వేడుకలను నిర్వహించగా ఇన్చార్జి ఉపకులపతిప్రొ. కెవిఎస్.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని విద్యార్థులకువివరించారు. ఈ కార్యక్రమాలలో డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ నూతన కమిటీ ఎంపిక



**తొర్రూరు సెప్టెంబర్ 6(వార్తా ప్రభ )** లయన్స్ క్లబ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ 2024- 25 సంవత్సరానికి గాను ద్వితీయ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవాన్ని కి సభ అధ్యక్షులు.. కందగట్ల సోమశేఖర్ గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లయన్ కుందూరి వెంక రెడ్డి డిస్టిక్ గవర్నర్ వారి సమక్షంలో ఇండక్షన్ ఆఫీసర్ లయన్ డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి డిస్టిక్ చీఫ్ అడ్వైజర్ వారి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని లో ప్రెసిడెంట్ గా పద్మం యాదగిరి ప్రధాన కార్యదర్శిగా చిలకమారి రామచంద్రయ్య కోశాధికారిగా తల్లాడి హీరాదర్, వైస్ ప్రెసిడెంట్ గా బుధారపు శ్రీనివాస్, రెండవ వైస్ ప్రెసిడెంట్ గా వనం మోహన్ లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి లయన్ లక్ష్మీ నరసింహ రావు లయన్. శ్రీదేవి కొండ్లెఉమేష్ , బిజ్జాల సోమన్న,కూరపాటి జగన్, చిట్యాల శంకర్, బైరు సతీష్, పుప్పాల రవీందర్. ప్రజాపాత్ ప్రకాష్ ,ప్రజాపతి తగరం శర్వానాల్ ,జార్జ్ మోంజి, రేగురి శ్రీధర్, పి సోమయ్య ,రేగురి శ్రీనివాస్ చిలక మారి భాస్కర్ ,పడిపాటి శ్రావణ్ ,కందగట్ల మణికుమార్ నూతన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఆడెపు స్వామి ,మార్గం హరి ప్రసాద్, చిట్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా పని చేయండి

## -ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



**హైదరాబాద్ సెప్టెంబర్,6:(వార్తా ప్రభ (ప్రతినిధి)**ప్రతి ఉద్యోగి నిజాయితీగా, కష్టపడి పని చేయాలని అప్పుడే ప్రభుత్వానికి, అందులో పని చేసే ప్రతి ఒక్కరి గౌరవం కూడా పెరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. ఆమె చేనేత సహకార సంఘాల సమైఖ్య (టెస్కో) దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్ర గోల్కొండ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండిగా కూడా పనిచేస్తున్నారు. ఇటీవల శైలజా రామయ్యర్ ఆ ప్రభుత్వ శాఖల బాధ్యతలు చేపట్టారు. టెస్కో, హస్తకళల అభివృద్ధి సంస్థలో దాదాపు 15 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనంతో అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఉద్యోగంలో నెలకు 5 లేదా 6 వేల రూపాయల వేతనంతో పనిచేస్తూ వస్తున్నారు. అతి తక్కువ జీతంతో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గురించి తెలుసుకున్న శైలజా రామయ్యర్ మూడు సంవత్సరాల క్రితం మానవతా దృక్పథంతో జీతాలు పెంచారు. దీంతో ఆ ఉద్యోగులు తమ కుటుంబాలకు భరోసా కల్పించారన్న సంతృప్తితో పని చేసుకుంటూ వస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం మేడంగారు పెంచిన జీతాలతో సంతోషంగా ఉన్న సమయంలో ఆ సంస్థలకు ఎండిగా వచ్చిన ఒక ఆమె వారికొచ్చే జీతాల్లో కోత విధించారు. దిక్కులేని పరిస్థితుల్లో తమ కుటుంబాల దీనస్థితిని ఎవరికి చెప్పుకోవాలో తెలియక అల్లాడిపోయారు. అయినా తమకు మళ్లీ మంచి రోజులు వస్తాయన్న ఒక ఆశతో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగానే పనిచేయసాగారుఇప్పుడు అవే శాఖలకు ఇటీవల శైలజా రామయ్యర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎండిగా రావడం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు తగ్గించిన విషయాన్ని తెలుసుకున్నారు. అది తక్కువ జీతంతో పనిచేస్తున్న వారు కుటుంబాలను ఎలా పోషించు కలుగుతారన్న పెద్ద మనసుతో ఆలోచన చేసి తగ్గించిన జీతాలను మళ్ళీ పెంచారు. అందుకు కృతజ్ఞతగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులంతా శైలజా రామయ్యర్ ను అత్యంత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరికైనా శాఖా పరంగా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి నేరుగా తీసుకురావాలన్నారు. అవినీతికి ఎవరైనా పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించనని హెచ్చరించారు. పనిచేయండి, పేరు తీసుకురండి అని శైలజా రామయ్యర్ అన్నారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓఎస్డి (ఆన్ స్పెషల్ డ్యూటీ) ఎస్ ఎం భాషతో పాటు మేనేజర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు..

# సంగం లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**సంగం సెప్టెంబర్ 6: (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలకేంద్రంలోని జిబికెఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ లో గురువారం సాయంత్రం ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఎన్సిసి విద్యార్థుల చేత ఘనంగా ఆహ్వానించి తరువాత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు తమకు చదువునేర్పే ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య మరియు మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని దానిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పై ఉందన్నారు. విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని పేర్కొన్నారు. ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి అధ్యాపక వృత్తి అని తెలిపారు. గురువులు లేని జీవితం ఊహించలేనిది. వారి ప్రభావం అనునిత్యం సమాజంపై కనిపిస్తూనే ఉంటుంది. వారు వెలిగించిన జ్ఞానం అనే దీపం ఎప్పుడూ దారి చూపుతూనే ఉంటుంది. అలాగే విద్యార్థులను ప్రేమతో ఆదరిస్తే వాళ్లు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వాళ్లు అన్నారు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషదాయక మన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంచికలపాటి మోహన్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

## నాగారం మున్సిపల్ -చైర్మన్ చంద్రారెడ్డి,

**నాగారం,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ)**ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా




నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,మరియు ఉ పాధ్యాయులను సన్మానించి ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉ న్నతమైనదని అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, తల్లిదండ్రుల తర్వాత అంతటి ప్రేమానురాగాలు పంచి విద్యా బోధనలను నేర్పేవారు ఉపాధ్యాయులు అని అటువంటి వారిని సన్మానించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ఆర్. రవీందర్ రెడ్డి, ఉ పాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ



**పెదన సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)**పెదన మండవల్లి మండలం గన్నవరం సంఘం లో 2023-24 సంవత్సర సొసైటీ బోనస్ పంపిణీ శు క్రవారం జరిగింది. సంఘ అధ్యక్షులు పొట్లూరి సీతారామదాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడ్లవల్లేరుపాలశీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తి దారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూరూ. 78,670 బోనస్ ను పాల ఉత్పత్తి దారులకు పంపిణీ చేసినారు. మేనేజర్ మట్లాడుతూ కాల్షియం మినరల్ మిక్సర్ డి వార్మింగ్ సెమన్ గురించి తెలియజేసారు. పాడిరైతులు సూపర్వైజర్ గోరింట్ల గోపిరాజు వేతన కార్యదర్శి కె. సత్యరాజేశ్వర రావు పాల్గొన్నారు.

# హాస్పిటల్లో పోషణ మాసం అవగాహన సదస్సు



**అడ్డగూడూర్: సెప్టెంబర్5( వార్త ప్రభ)** అడ్డగూడూర్ పి.హెచ్.సిలో నిర్వహించిన పోషణ మాసం కార్య క్రమానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్,సిడిపిఓ జోత్స్న, ముఖ్య అతిథులుగా హాజరై పలువురు మాట్లాడుతూ తక్కువ బరువున్న పిల్లలకు గురించి పోషణ మాసంలో చేసే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణి గృహ సందర్శనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపి ఓ జ్యోష్ణ , అడ్డగూడూర్ మండల వైద్య

# వరద బాధితులకు తోడుగా కార్నర్ స్టోన్ విద్యార్థులు.




**కైకలూరు, సెప్టెంబర్ 6 (వార్తాప్రభ)** కైకలూరు కార్నర్ స్టోన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయ వాడలో వరద బాధితులకు సాయంగా కైకలూరు లో డొనేషన్స్ కలెక్ట్ చేసి విజయ వాడ వరద బాధితులకు తమ వంతు బాధ్యత నెరవే రుస్తున్నట్లు తెలియజేశారు. కార్నర్ స్టోన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మి నా రాయణ మాట్లాడుతూ,కాలేజీ నుంచి తమ వంతు సాయంగా డొనేషన్ గా కలెక్ట్ చేసిన వాటిని విజయవాడ వరద బాధితులు అందిస్తామని, ఈ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్క రూపాయి వరద బాధితులకు తోడుగా అందిస్తామని తెలియజేశారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ.



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వన్ టౌన్ లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ లోని రోటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ ఆశ్రిత్ ఆధ్వర్యంలో కళాశాలలో శు క్రవారం మట్టితో చేసిన 400 బొజ్జ వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. పర్యావరణానికి ఎటువంటి హాని లేకుండా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ప్రతి సంవత్సరం కళాశాలలోని సిబ్బందికి, కళాశాల ప్రాంత వాసులకు ఉచితంగా అందిస్తున్నామని కళాశాల సెక్రటరీ చిట్టి అమర్ సుధీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య , ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ పి నరేష్ , రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ ప్రెసిడెంట్ గుడిపాటి కిషోర్, సెక్రటరీ సుందర్ రావు, జగదీష్ మరియు రోటరాక్ట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అవసరమైన ప్రతి ఒక్కరికి ఆహారం చేరేటట్లు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ఎంజి రోడ్లో గల ఇంద్ర గాంధీ మున్సిపల్ స్టేడియం నందు వరద ప్రభావిత ప్రాంతాలకు జరిగే ఆహార పంపిణీ వాహనాలను పరిశీలించారు రోజుకు లక్షల్లో వెళ్లే భోజనం, త్రాగునీరు, పాలు, బిస్కెట్లను వాహనాల ద్వారా అవసరమైన ప్రతి ఒక్కరికి ఆహారం చేరేటట్లు చర్యలు తీసుకుంటున్నారు.అలాగే మొగల్రాజపురంలోని పి.బి. సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో యాపిల్ పళ్ళు , బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ , నూడిల్స్ ప్యాకెట్లను ఒక పొకెట్టు ప్యాకింగ్ చేస్తున్న సిబ్బంది, వాలంటీర్లను పరిశీలించారు వాహనం ద్వారా బాధితులకు చేరేటట్లు చర్యలు తీసుకున్నారు. దాదాపు 6 లక్షల ఆపిల్స్,6 లక్షల బిస్కెట్ ప్యాకెట్ లు,3లక్షల వాటర్ బాటిల్స్,3లక్షల పాల ప్యాకెట్ లు,4 లక్షల నూడిల్స్ ప్యాకెట్లను వరద బాధితుల కోసం సిబ్బంది,వాలంటీర్లు ప్యాక్ చేసి వాహనాల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాలకు తరలించారు.

## అన్నార్తుల ఆకలి తీర్చిన డెమోక్రటిక్,పి.ఆర్..టి.యు ,ఉపాధ్యాయ సేవాదళ్..

డెమోక్రటిక్,పీ.ఆర్.టీ.యు, సేవాదళ్ సేవలు అమోఘం – విద్యా శాఖ డైరెక్టర్ డి. దేవానంద్ రెడ్డి



**విజయవాడ సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ) :** తుపాన్ వరద బాధితులకు ఆహార పదార్థాలు. త్రాగునీరు పసి పిల్లలకు పాలు రొట్టెలు అందజేయడం డెమొక్రటిక్ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం యొక్కవైసేవా నిరతి అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగ డైరెక్టర్. శ్రీ డి దేవానంద రెడ్డి అన్నారు. డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు. ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్తంగ ఏర్పాటుచేసిన ఆహార పదార్థాలను ఇతర సామాగ్రిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాహనాల ద్వారా కబేలా అంపాపురం జక్కంపూడి కాలనీలో పంపిణీ చేయించారు. డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహాయ సహకారాల వల్ల ఇంత భారీ కార్యక్రమంలో నిర్వహించగలిగామన్నారు. రాబోయే రోజుల్లో వరద బాధితులకు దుప్పట్లు నూతన వస్త్రాలు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ చైర్మన్. డాక్టర్ ఏ. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ఉపాధ్యాయ సేవాదళ్ పని చేయడం ముదావహ మన్నారు.విజయవాడ గాంధీనగర్ శారదా రామకృష్ణ విద్యాలయ ప్రిన్సిపాల్ సాయిరాం ప్రసాద్ వారి సిబ్బంది ఈ కార్యక్రమానికి సహకరించారు అన్నారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ పీ.ఆర్ టి.యు,సభ్యులు వెంకట్ రెడ్డి పి కుమార్ రాజా,రాజేష్ నాయక్,పీత రమేష్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించిన సిపిఎం పార్టీ నాయకులు

**కోడూరు, సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ) :**కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణాపురం, నరసింహపురం గ్రామాలలో మునిగిపోయిన వరి పంట పొలాలను సిపిఎం పార్టీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ మునిగిపోయిన పంట పొలాల రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చల్లపల్లి, మోపిదేవి ,కోడూరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శులు యద్దనపూడి మధు ,బండి ఆదిశేషు ,పోలాబత్తిన మోహన్ రావు, చల్లపల్లి, మోపిదేవి, కోడూరు మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా ,బెజవాడ నాగేశ్వరావు ,కొప్పునాటి తాతయ్య ,ఆవుల బసవయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# అద్దె కొంపల్లో ఆఫీసులు

■ ఎనిమిదేళ్లు గడిచినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ■ అద్దె గ్రహణం ఆఫీసులకు వీడేది ఎన్నడు? ■ వార్తా ప్రభ తెలుగు దినపత్రిక ప్రత్యేక కథనం జిల్లా ప్రతినిధి పంతం సురేందర్



**దంతాలపల్లి సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ)**అద్దె కొంపలో ఆఫీసులు, అద్దె గ్రహణం ఆఫీసులకు వీడేది ఎన్నడని స్థానిక మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు." పేరు పెద్ద ఊరు దిబ్బ"అన్న చందంగా" దంతాలపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం అద్దె భవనాల్లోని కొనసాగడం ఏంటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 2016లో నూతన జిల్లాలుగా, ప్రకటించిన తరుణంలో నూతన మండలంగా దంతాలపల్లి ని ఏర్పాటు చేయడం జరిగింది. అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజా ప్రతినిధుల పరాకాష్టమో తెలియదు కానీ, 8 సంవత్సరాలు గడిచిన "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా," అద్దె భవనాల్లో ప్రభుత్వ ఆఫీసులు ఉండడం, చర్చనీయాంశంగా మారింది. గత పదేళ్ల పాలనలో అద్దె భవనాల్లో ఆఫీసులు, ఇన్చార్జి ఆఫీసర్లతో, పాలన కొనసాగించి, గత ప్రభుత్వం చేతులు దులుపుకోవడం జరిగింది. ఈ భవనాల్లో అరకొర వసతులతో అటు అధికారులు ఇటు మండల ప్రజలు నానా తంటాలు పడడం, ఆనవాయితీగా మారిపోయింది. ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస మౌలిక వసతులు కూడా, లేకపోవడం విశేషం. ఈ అంశంపై గత ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు గాని జిల్లా ఉన్నత స్థాయి అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో ఈ దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదా అనే ప్రశ్న, జెటిలమవుతుంది. ఇలాంటి భవనాల్లో ప్రభుత్వ పాలన వ్యవహారాలు నిర్వహించడం మూలంగా "ఏంకి పెళ్లి సుబ్బి చావు కు వచ్చిన చందంగా" మారడం హాస్యస్పదంగా మారింది. గత ప్రభుత్వం తూతూ మంత్రంగా ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాలకు పరిమితం చేసి చేతులు దులుపుకుంది. కానీ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైన, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించే బాధ్యతలను చేపట్టాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు. ఈ అంశంపై స్థానిక శాసనసభ్యులు, జిల్లా ఉన్నత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ అంశంపై ఎలా స్పందిస్తారో ప్రజలు వేచి చూడాల్సిందే?

## వరద బాధితుల సేవలో ఎన్సిసి కేడేట్లు.



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 : (వార్తా ప్రభ ప్రతినిధి)** వరద ముంపు ప్రాంతాల్లో 8 వ ఆంధ్ర ఎయిర్ వింగ్ ఎన్సిసి అధికారులు, క్యాడెట్లు విస్తృతస్థాయి సేవలు అందించారు. గత నాలుగు రోజులుగా నగర పశ్చిమ నియోజకవర్గంలోని విద్యాధరపురం, భవానిపురం, కబేల ప్రాంతాలలోనూ అజిత్ సింగ్ నగర్, పాయకాపురం ఆంధ్రప్రభ కాలనీ, ఓల్డ్, న్యూ రాజా రాజేశ్వరి పేట తదితర ప్రాంతాలలో వరద బాధితులకు అండగా నిలిచారు. కమాండింగ్ ఆఫీసర్ అజిత్ సింగ్ రాటి ఆదేశాల మేరకు నాలుగు వాహనాలతో అల్పాహారం, భోజనం ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, కేకులు, ఎనర్జీ డ్రింకింగ్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, దుప్పట్లు, తదితర వంట సామాగ్రిని జూనియర్ వారెంట్ ఆఫీసర్ సూరజ్ నేతృత్వంలో నాలుగు వాహనాల ద్వారా సిబ్బంది బాధితులకు పంపిణీ చేశారు. ఎన్సిసి కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, సివిల్ అడ్మినిస్ట్రేషన్ మద్దతుతో, అవసరమైన వారికి సహాయం అందేలా చూడడానికి యూనిట్ లోతైన వరద బాధిత మండలాల్లోకి ప్రవేశించింది. సివిల్ సిబ్బంది, లాస్కర్లతో సహా ఎయిర్ ఎన్సిసి ఆపదలో ఉన్న నివాసితులకు భరోసా ఇచ్చింది, ఆశ కోల్పోవద్దని, మరింత సహాయం అందించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తామని కమాండింగ్ ఆఫీసర్ అజిత్ సింగ్ రాటి హామీ ఇచ్చారు.

## వాడీ వేడిగా జడ్పీ సమావేశం

■ 21 నెలల వేతనాలు చెల్లించాలని జడ్పీటిసిల పట్టు ■ ముందు రోడ్ల గుంతలు మూయించండి



**కాకినాడ,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్వసభ్య సమావేశం కాకినాడలోని దివంగత జిఎంసి బాలయోగి సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ ప్రారంభమైన



కొద్దిసేపటికి పిఠాపురం జడ్పీటిసి బుర్ర అనుబాబు మాట్లాడారు. గత 21 నెలల కాలం నుండి తమ జడ్పీటీసీలకు గౌరవ వేతనం విడుదల చేయలేదని దాన్ని వెంటనే విడుదల చేసేలా తీర్మానం చేయాలని చెప్పారు. ఈ సమస్యపై రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ స్పందిస్తూ వేతనాలు ఇవ్వకుండా వారిని భావించడం సరికాదని తక్షణమే 50 శాతంపైనే చెల్లించి వారికి సహకరించాలని బోస్ సూచించారు. దీనిపై మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు కలగజేసుకొని వీరి వేతనాలు 50% కాదని పూర్తిగా చెల్లించాలని పట్టుబట్టారు. తాము వాకౌట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ జడ్పిటిసిలు చెప్పగా దీంతో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి స్పందిస్తూ తాను ఈ విషయమే ఒక వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించిన సంగతిని కలెక్టర్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అయినా ఆ జడ్పిటిసిలు అసం1తృప్తి వ్యక్తం చేయడంతో రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు కలగజేసుకొని ప్రభుత్వం ఏర్పడి కేవలం మూడు నెలలు మాత్రమే అయిందని వాకౌట్ చేసుకోవడం జడ్పీటీసీలకు మంచిది కాదంటూ హితవు పలికారు. ఇంతకాలం ఎందుకు గౌరవ వేతనం అడగలేదని ఎదురు ప్రశ్నిస్తూ రానున్న కాలంలో జడ్పీటీసీలు అందరూ కలిసి పనిచేద్దాం అంటూ సమస్యను సామరస్యంగా వివరించారు. తమ ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థల నాయకులకు తగిన గౌరవం గుర్తింపు లభిస్తుందని అందుకు సహకరించాలని బలరామకృష్ణ చెప్పారు. దీనిపై సీఈవో ఏ శ్రీరామచంద్రమూర్తి స్పందిస్తూ వేతనంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాన్ని దగ్గర విషయం పెండింగ్లో ఉందని అవకాశం ఇచ్చేందుకు కొద్దిగా ఓపిక పట్టాలని సూచించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందిస్తూ జిల్లాలో రోడ్ల దుస్థితి రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందని తక్షణం పూర్తిస్థాయిలో కాకపోయినా గుంతలను పూర్తిచేయాలని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా 1450 కోట్ల రూపాయలు విడుదల చేసి స్థానిక నాయకులకు గౌరవం పెంచిందన్నారు. ప్రశ్నించలేదని ఆయన చురకలం అంటించారు. వాఔట్ చేస్తామని జడ్పిటిసిలు చెప్పడం సరికాదని కలెక్టర్ అడిగిన గడువును ఇవ్వాలని సూచించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందిస్తూ జిల్లాలో రోడ్ల దుస్థితి రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందని తక్షణం పూర్తిస్థాయిలో కాకపోయినా పడ్డ గుంతలను పూర్తిచేయాలని చెప్పారు. ఆ రోడ్లపై వెళ్లే కార్లుకు నష్టం జరగగా మోటార్ బైకులపై వెళ్తున్నవారు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని నెహ్రూ రోడ్డు భవనాల శాఖ అధికారుల దృష్టికి తెచ్చారు. ఇంకా జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా సంబంధించి పలు సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఇంకా ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అమలాపురం విట్స్ పాఠశాలలో చవితి వేడుకలు..



**అమలాపురం సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)**అమలాపురం పట్నంలోని విట్స్ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఒకరోజు ముందుగానే వినాయక చవితి వేడుకలు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు కళాశాల సిబ్బంది నడుమ ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే వినాయకుని వేషధారణతో విద్యార్థులు అలరించడంతోపాటు. చిన్నారులు తమ నైపుణ్యం ప్రదర్శిస్తూ వినాయకుని ప్రతిమలను పర్యావరణ కాపాడుతూ తయారుచేసి పాఠశాలకు తీసుకొచ్చి పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బాపన్న నాయుడు వినాయక చవితి విశిష్టతను వివరించారు. చిన్నారులు నృత్య ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. గణేష్ పప్పా మోరియా అంటూ విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని ఓరెత్తించారు. ఆకుల శ్యామల చేతుల మీదుగా చిన్నారులకు వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆకుల శ్యామల మహాలక్ష్మి . ప్రిన్సిపల్ టి నాగ మాధవి . పిజె ఆంటోని . బి సుధీర్ బాబు. బి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డకు ప్రాణదానం చేసిన పుట్టగుంట

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 6(వార్తాప్రభ)**బాపులపాడు మండలం బొమ్ములూరుకు చెందిన ఆరు నెలల బాలుడు సోదిమెళ్ల అశ్విన్ కు ప్రాణ గండం తప్పింది. పుట్టుకతోనే మల ద్వారం లేకుండా జన్మించిన అశ్విన్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు..ఇతడికి శస్త్రచికిత్స చేయాల్సి ఉందని, ఇది చాలా సంక్లిష్టమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో తల్లిదండ్రులు రవికుమార్, రాజాకుమారి దిక్కుతోచని పరిసి



థతుల్లో పడ్డారు..శస్త్రచికిత్సకు సుమారు రూ.4 లక్షల వరకు ఖర్చవుతుందని, పైగా ప్రాణాలకు పూర్తి భరోసా ఇవ్వలేమని వైద్యులు చెప్పడంతో తల్లడిల్లిపోయారు..బాలుడి తల్లి రాజాకుమారి స్వగ్రామం బాపులపాడు మండలం బొమ్ములూరు కావడంతో స్థానిక టీడీపీ నాయకుడు గండేపూడి నితీష్ ఆధ్వర్యంలో నెల రోజుల క్రితం పారిశ్రామికవేత్త, పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పుట్టగుంట సతీష్ కుమార్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన ఆయన విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ ఎండీ రమణమూర్తితో మాట్లాడారు..బాలుడికి శస్త్రచికిత్స చేయాలని, కోరారు..దీనికి రమణమూర్తి కూడా సానుకూలంగా స్పందించి, తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు. వైద్య ఖర్చులకయ్యే మొత్తాన్ని తానే భరిస్తానని పుట్టగుంట హామీ ఇచ్చారు..దీంతో ఆంధ్రా హాస్పిటల్ లో తొలుత ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి పరీక్షల అనంతరం ఈ కేసుని ఓ ఛాలెంజ్ గా తీసుకున్న సీనియర్ వైద్యులు డాక్టర్ పీవీ రామారావు, డాక్టర్ దండమూడి మేఘన ఆధ్వర్యంలోని వైద్య బృందం ఇటీవలే విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేసారు..చిన్నారి అశ్విన్ పెను ఆపద నుంచి సురక్షితంగా బయటపడ్డాడని, ప్రస్తుతం బాలుడు కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన పుట్టగుంట సతీష్ కుమార్ కు బాలుడు తల్లిదండ్రులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యంత వైభవోతంగా శ్రీ విజయ గణపతి విగ్రహా ప్రతిష్ట

**కాకినాడ సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)**సాంబమూర్తి నగర్ ఐదవ వీధిలో వెలసిన శ్రీ విజయ గణపతి మందిరంలో విగ్రహ ప్రతిష్ట స్థానిక తెలుగుదేశం నాయకుడు 13వ డివిజన్ ఇన్చార్జి గాది శివ ఆధ్వర్యంలో చేపట్టిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే తనయుడు వనమాడి మోహన్ వర్మ,బాలాత్రిపుర సుందరి దేవాలయం ఛైర్మన్





గ్రంధి బాబ్జీ,తదితరులు విచ్చేయగా వేద మంత్రాల మధ్య వినాయక విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకుడు గాది శివరామకృష్ణ మాట్లాడుతూ 1962లో ఓం శ్రీ రామ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీ విజయ గణపతి ఆలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ట చేసారని తెలిపారు. అయితే ఆ పురాతన విగ్రహం మాయం అవడం వల్ల ఆలయంలో విగ్రహం లేకపోవడంతో సాంబమూర్తి నగర్,రెవిన్యూ కాలనీ,దుమ్ములుపేట,పర్లోపేట, అయోద్యనగర్, పల్లంరాజు నగర్ ప్రాంతాల వారు అరిష్టంగా భావించి స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు విషం తెలియజేశారు.దీంతో వెంటనే స్పందించి మందిర నిర్మాణం,విగ్రహ ప్రతిష్టాపనకు,సహకరించారని ఆయనకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.విగ్రహ శిల్పి సత్యనారాయణకు నల్లబెల్లి రమణ చేతులు మీదుగా పట్టు వస్త్రాలు అందజేసారు.విజయ గణపతి ఆలయంలో వినాయకుని విగ్ర ప్రతిష్ట వేదమంత్రాలు మేళ తాళాలతో నిర్వహించిన ఈవిగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో గాది శివరామకృష్ణ పద్మ , నల్లబెల్లి దుర్గా ప్రసాద్ పుణ్య దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వమ్మి బాలాజీ,సీకోటి అప్పలకొండ,ఎండి తాజుద్దీన్, బంగారు సత్తిబాబు,గుదే రాంబాబు,కసింకోట చంద్రశేఖర్,బాసి రమణారెడ్డి,దారా ప్రసాద్,అప్పలరాజు జారులు,కొండేటి నాగేంద్ర,పాలక సాయి సూర్య, చంద్రశేఖర్,మాలకొండయ్య , ఖాన్ కరీముల్లా,రాజు,నాగేంద్ర , రామకృష్ణ,బుంగ, నాగరాజు తెదేపా కార్యకర్తలు,అధిక సంఖ్యలో భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాన ప్రతిజ్ఞ పత్రం అందజేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య



**గిద్దలూరు,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని పొదిలికొండపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదాన ప్రతిజ్ఞ పత్రమును ఆరోగ్య శాఖ సిబ్బంది బెజ్జం సుదర్శన్ రెడ్డికి శుక్రవారం అందజేశారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఈరోజు పాఠశాల విద్యార్థులకు కంటి యొక్క ప్రాముఖ్యత,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆరోగ్య శాఖ సిబ్బంది బిజ్జం. సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. తదనంతరం పాఠశాల విద్యార్థుల కు కంటి పరీక్ష నిర్వహించి ఎనిమిది మందికి దృష్టిలోపం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామసుబ్బారెడ్డి ఆరోగ్య శాఖ సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకే మట్టి గణపతుల పంపిణీ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 6(వార్తాప్రభ)** పర్యావరణ పరిరక్షణ పై ప్రజలు అవగాహన కలిగించేందుకు మట్టి గణపతి లను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు లయన్స్ క్లబ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షుడు కళ్లేపల్లి నారాయణరావు తెలిపారు. హనుమాన్ జంక్షన్ కూడలిలో వినాయక చవితి సందర్భంగా ప్రజలకు మట్టి గణపతులను ఉచితంగా శుక్రవారం పంపిణీ చేశారు . పర్యావరణానికి కలిగిన విఘాతం మూలంగానే ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితిలని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అక్కినేని శ్రీనివాస పణీంద్ర, కార్యదర్శి తమిరి రమేష్, చలసాని వెంకటేశ్వరరావు, అక్కినేని రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 6(వార్తాప్రభ)** పూజల్లో ప్రథమ పూజ అందుకునే అధినాయకుడు గణనాథుడు. వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి యేటా జరుపుకొంటున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు గణనాథుడి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతారు. రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం ఏర్పడుతుందని, దీంతో పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లుతుంది. హనుమాన్ జంక్షన్ లో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ మట్టి వినాయకులను నెలకొల్పేలా ప్రోత్సహించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రతి సంవత్సరం మట్టి వినాయకుడి నిమజ్జనం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరిస్తూ పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ ల వినాయకుని మట్టి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ పరుచూరి రామకృష్ణ, జర్నలిస్టు సంఘ నాయకులు అట్లూరి రాజశేఖర్, మమతల పందిరి వ్యవస్థాపకులు లంక రమేష్, చిగులూరి ఫణింద్ర, పరుచూరి ధీరజ్ మణికంఠ సాయి, లంక జ్ఞాన ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడలనే లక్ష్యంతో మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 6 (వార్తాప్రభ):**వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారు చేయించి ఆల్విన్ కాలనీ లో ఉన్న కాలనీవాసులకు,బస్తీ వాసులకు సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వాహకులను రవి కుమార్ యాదవ్ చేపడుతున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పర్యావరణాన్ని కాపాడుతూ చక్కని వాతావరణం లో గణేష్ చవితి పండగను జరుపుకోవడం మంచి సాంప్రదాయమని తెలుపుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ గణపతిని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రవికుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు,నరేష్,నరేందర్ రెడ్డి,శ్రీకాంత్,రామరాజు, నరసింహ,లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్,కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్,సంతోష్,చాంద్, సుధాకర్,సురేష్,విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**హైదరాబాదు/విజయవాడ, సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)**హిందువులకు అతి పెద్ద పండుగ వినాయక చవితి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఈ పండుగను అందరూ అత్యంత ఉత్సాహంగా నియమ నిష్ఠలతో చేసుకుంటారు. ముఖ్యంగా ఈ రెండు రాష్ట్రాలలో కనివిని ఎరుగని విధంగా వినాయక చవితిని జరుపుకుంటారు. హైదరాబాదులో ఇక చెప్పే పనే లేదు. వాడ వాడల ప్రతి సందులోనూ వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి భజనలతో ప్రజలను అలరిస్తూ ఉంటారు. ఈ పెద్ద పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్రాల ప్రజలకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యులు కె లక్ష్మణ్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సబ్బార్ అలీ, మాజీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, గుంటూరు శాసనసభ్యురాలు జెల్లా మాధవి, ప్రముఖ వ్యాపారులు గుంటూరు కి చెందిన అరవింద్ చౌదరి, నర్సాపురం కి చెందిన ప్రముఖ వ్యాపారులు వి వరప్రసాద్, భీమవరం బీజేపీ నాయకులు పసల వెంకటేశ్వరరావు, సైతాన్ గ్రూపు కు చెందిన రాజపాటి రాంబాబు, జగ్గయ్యపేట కు చెందిన విద్యా సంస్థల అధిపతి కొత్తమాసు మల్లికార్జున్ రావు, ఆకివీడుకు చెందిన యోగా గురువు విద్యాసంస్థల అధిపతి యు సాంబశివరావు, షిరిడి సాయి ట్రస్ట్ సేవా సంస్థల చైర్మన్ అరుణ్ గైక్వాడ్, రాజాం కు చెందిన రాజకీయ విశ్లేషకులు వల్లూరి కాశీ విశ్వనాథ నాయుడు, హైదరాబాదుకు చెందిన తక్కెళ్ళ రామ్మోహన్ రావు, గుంటూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి మొహిద్దిన్ బేగ్ (భాషా బేగ్) తదితరులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# పిండితో వినాయక ప్రతిమ




**పోడూరు: సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** పర్యావరణాన్ని కాపాడడంలో భాగంగా వినాయక చవితి కి మట్టితో రూపొందించిన ప్రతిమలను వాడాలని పర్యావరణ ప్రేమికులు,ప్రభుత్వాలు,స్వచ్ఛంధ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4 వ తరగతి విద్యార్ధిని గుడాల టాబూ శ్రీలక్ష్మి గోధుమ పిండితో వినాయక ప్రతిమను తయారు చేసి,శుక్రవారం పాఠశాలలో ప్రదర్శించింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్, ఉపాధ్యాయుడు వీరవల్లి బాలాజి,గ్రామస్థులు మరియు సహచర విద్యార్థులు టాబూ శ్రీలక్ష్మి ని అభినందించారు.

# విజయవాడ వరద బాధితులకు రూ50వేలు విరాళం



**అమలాపురం సెప్టెంబర్,6:(వార్తా ప్రభ (ప్రతినిధి)** విజయవాడ వరద బాధితుల సహాయార్థం డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జి మండేల నాగ వెంకట ప్రసాద్ (బాబీ )రూ.50వేలు విరాళం అందించారు.ఈ మేరకు అమలాపురం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు ఆర్. మహేష్ కుమార్ ను కలిసి చెక్కును అందించారు.కలెక్టరు వారిని అభినందించారు.

# ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతలు సహకారం మరవలేనిది - మంత్రి కొలుసు పార్థ సారథి





**విజయవాడ: సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందగా ముందుకొచ్చి సహకారం అందించడం మరువలేనిదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. భారీ వర్షాలు, వరద కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు వరద బాధితుల సహాయార్ధం తాడిగడప మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆగిరపల్లి మండలం, చిన్నఆగిరపల్లి గ్రామానికి చెందిన పి, అమృత్ కుమార్ గారు, 1 లక్ష రూపాయల చెక్కును, నూజివీడు పట్టణంలో గల లలిత జ్యూలరీ సంస్థ వారు 50 వేల రూపాయలను, నూజివీడు పట్టణంలోని పెట్రోల్ బంక్ కొల్లి మధుసూధనరావ్ గారు 50 వేల రూపాయల చెక్కులను మంత్రి కి అందజేశారు. నూజివీడు పట్టణంలో నెహ్రూ పేట కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బర్రె ఇళయరాజా, రమేష్, పెర అనుజ్, దర్శి రాజా , రామకూరి జీవన్, ముసునూరు గోపీకృష్ణ ఆధ్వర్యంలో 150 మందికి సరిపడ నిత్యవసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు, ఒక్కొక్క కిట్లో 5 కేజీల బియ్యం,1కేజి పంచదార, 1కేజి ఉల్లిపాయలు,1కేజి సేమ్యా, 1 కేజి వంట నూనె, కలిపి ఒక ప్యాకెట్లో పెట్టి 150 మందికి వరద బాధితులకు పార్థ సారథి చేతులమీదుగా యనమలకుదురు లో పంచడం జరిగింది. అలాగే ముసునూరు మండలం ముసునూరు గ్రామానికి చెందిన పాకనాటి సీతారాం గారు 2000 మందికి బోజన ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వాలు ఎంత సహాయక కార్యక్రమాలు చేసినా, సహాయక కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలుకు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. విజయవాడ లో వరద బాధితులకు నూజివీడులోని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా వేల సంఖ్యలో భోజన ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు వంటివి అందించి సహాయ సహకారాలు అందించిన తీరు అభినందనీయమన్నారు. విజయవాడలో బాధితులకు సహాయ కార్యక్రమాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వయస్సులో కూడా వరదనీటిలో ఎక్కడికైనా చలాకీగా నడుచుకుంటూ వెళుతున్నారన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడులో 316 కుటుంబాలకు,సహాయం అందించామని మరింత మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని సహాయ సహకారాలు అందించాలని కోరారు ఆర్థిక సహాయం అందించిన వారికి ప్రత్యేక కృత్షతలు తెలిపారు.

## 700 బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**-భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ప్రజలు నివాసం కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి విపత్తుల పరిస్థితులలో జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో బాధితులకు తమ వంతు సాయం అందించేందుకు తరలి వచ్చారు జనసైనికులు.ఇబ్రహీంపట్నం లో ముంపు ప్రాంతాలైన ఫెర్రీ, తుమ్మలపాలెం గ్రామాల్లో సుమారు 700 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) పాల్గొని సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయం సేవ చేయడమే అని, ఆయన రాజకీయాలకు పునాది సేవ మాత్రమే అని, దానిని జనసైనికులు కూడా కొనసాగించడం బాధ్యత అని తెలిపారు. బాధిత ప్రాంతాలకు పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొలియా శెట్టి శ్రీకాంత్,చెరుకుమల్లి సురేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈనెల 14న "మెగా లోక్ అదాలత్"

-11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. సుబ్రమణ్యం..

**గుడివాడ :సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారము ఈనెల 14వ తేదీన మండల న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ వారీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ నందు కోర్టులలో పెండింగ్‌లో ఉన్న మోటార్ వెహికల్ కేసులు, రెవెన్యూ మరియు రాజీపడదగిన అన్ని సివిల్ మరియు క్రిమినల్ కేసులును పరిష్కరించు కోవలసినదిగ మండల న్యాయ సేవాధికార కమిటీ అధ్యక్షులు, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్ నందు న్యాయవాదులు, ఇన్సురెన్సు అధికారులు, రెవెన్యు అధికారులు, అందరూ పాల్గొని ఎక్కువ కేసులు పరిష్కరించుటకు సహకరించవలసిందిగా కోరడమైనది.

## వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి.. అండగా నిలిచిన గుడివాడ జనసేన నాయకులు



**గుడివాడ :సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)**: జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం.. వరద ప్రభావిత ప్రాంతాలలో అండగా నిలిచిన గుడివాడ జనసేన నాయకులు.. గుడివాడ నియోజకవర్గ నందివాడ మండలం అరిపిరాల, పోలాసి వారి పాలెం, గ్రామాల్లో బుడమేరు కాలవ, పొంగి గ్రామాల్లో ఇల్లు నీట మునిగిన విషయాన్ని తెలుసుకుని. జనసేన పార్టీ నాయకులు సందు పవన్ జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఆర్గానిక్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, గ్రామాన్ని సందర్శించి బాధితులతో కలిసి బుడమేరు వాగుని, పర్యవేక్షించడం జరిగింది. స్థానిక అధికారులతో నాయకులు మాట్లాడుతూ నేడు బుడమేరు గట్టు కోతకు గనక గురైతే మండలంలోని సుమారు 10 గ్రామాలు పూర్తిగా నీట మునుగుతాయని తక్షణం స్థానిక ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా నాయకులు అధికారులకు తెలియజేసిన వెంటనే స్పందించి డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందాన్ని, గ్రామాలకు పంపించి వారు కూడా సహాయక చర్యల్లో పాల్గొండాన్ని గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఉదయం గ్రామాల్లో సందర్శిస్తున్న నాయకులకు స్థానిక ప్రజలు ఆహారం అందట్లేదని తెలపగా వెనుతురుమిల్లి గ్రామ సర్పంచ్ కొప్పినేని శేష వేణి ఆధ్వర్యంలో గ్రామ జనసైనికుల, సహకారంతో అప్పటికప్పుడు 2000 మందికి మధ్యాహ్నం భోజనాన్ని ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల జనసేన పార్టీ అధ్యక్షులు సువారి తారక రామారావు, గుల్లపల్లి నాగబాబు, చింత కమలయ్య, రామ్కూరి సాల్మన్ రాజు, కొల్లి పూర్ణచంద్రరావు, మద్దాల రాజేష్, కొప్పినేని ప్రహ్లాద్, అమ్మజాల మురళీ, పోతుల గణేష్, కోయిలపు రాము, కందికొండ దుర్గ, భాగి సుమంత్, కొట్టే శివ, పేర్ని నాగ ప్రమీల, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు వడ్డే గిరి, మరియు జన సైనికులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా నైపుణ్యాన్ని చాటుకున్న చిన్నారి.

**కూకట్ పల్లి, సెప్టెంబర్6(వార్తాప్రభ)**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో డి ఏ వి పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం ఓ చిన్నారి తనలో దాగి ఉన్న సృజనాత్మకతకు పదును పెట్టి గీసిన వినాయకుడి చిత్రాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. డిఏవి పాఠశాలలో






ఐదవ తరగతి చదువుతున్న గోవింద్ ఆధ్యా గీసిన చిత్రాలు పాఠశాల ఉపాధ్యాయులతోపాటు పలువురుని ఆకట్టుకుంటున్నాయి. అతి చిన్న వయసులోనే పూర్తిస్థాయి చిత్రాలు గీయడం పట్ల పలువురు గోవింద్ ఆధ్యాను అభినందిస్తున్నారు.భవిష్యత్తులో వయసుతోపాటు తన చిత్రలేఖరానికి పూర్తిస్థాయిలో సృజనాత్మకతకు మరింత పదును పెడితే గోవింద ఆధ్య ప్రొఫెషనల్ చిత్రకారుని కావడంలో సందేహం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..



**గుడివాడ :సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక జి వి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో గురువారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో గుడివాడ రోటరీ క్లబ్ సభ్యులు ఈ క్రింది ఉపాధ్యాయులను నేషన్ బిల్డర్ అవార్డు తో సత్కరించారు. 1)వి.ఎం.ఎస్.బాలాజీ, స్కూ(ఇంగ్లీష్), గ్లాసూ, తమిరిశ, 2)శ్రీమతి కె.శివ నాగేశ్వరి, (గణితం), , గుడివాడ, 3)శ్రీమతి జి.దుర్గాదేవి, స్కూ(హిందీ)గ్లాసూ, పుట్టగుంట, 4)శ్రీ.వై.వేణు గోపాల్, స్కూ(మ్యాథ్స్), చాచీవీసూ, గుడివాడ.. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, జాతికి పట్టుగొమ్మలయిన యువతను తీర్చిదిద్దడంలో ఎంతో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తారని అందువల్ల వీరిని నేషన్ బిల్డర్ అవార్డుతో సత్కరించడం సముచితమన తెలిపారు. క్లబ్ లిటరసి చైర్ కొత్తపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించే ఉపాధ్యాయ వృత్తి సమునతమైన వృత్తి అని వీరు సమాజాన్ని సైతం ప్రభావితం చేయగల శక్తివంతులని తెలియజేశారు. గుడివాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా, అంగులూరు డైట్ ప్రిన్సిపాల్ గా పనిచేసిన సీనియర్ రొటేరియన్ జి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను అనునయించి పాఠ్యాంశాలు బోధిస్తే వారు తప్పక నేర్చుకుంటారని, వారి తల్లిదండ్రులతో సత్సంబంధాలను కలిగి ఉండి పిల్లలను తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు. కానుకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వై. మాధవ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువుకే ప్రాధాన్యత కల్పించబడింది అలానే దైవము గురువు ఇద్దరిలో ఎవరికి ముందు నమస్కరించాలి అంటే గురువుకి నమస్కారం చేయి అనే కబీర్దాస్ దోహాని గుర్తు చేసి చక్కటి సందేశాన్ని ఇచ్చారు. రొటేరియన్ వై రెడ్డయ్య చౌదరి కార్యక్రమం సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది సీనియర్ రొటేరియన్స్ పాల్గొన్నారు.

## శ్రీ ద్వారక సాయి సేవా సమితి వారీ ఆధ్వర్యంలో వరద బాదితులకు ఆహార పదార్థాలు పంపిణీ

**గుడివాడ :సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ ద్వారకా సాయి సేవా సమితి, గుడివాడ వారీ ఆధ్వర్యంలో రొట్టెలు, బిస్కెట్లు మరియు కేకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందివాడ స్కూలు ప్రాంగణంలో ఆర్తులకు పిల్లలకు పెద్దలకు పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమము మన గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గారు చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బల్లెం వాణి, మట్ట రాజా లు సహకరించారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు సెక్రటరీ డి నారాయణ మూర్తి, భాగవతుల ఉమామహేశ్వరి, ట్రెజరర్ లక్ష్మి, సుబ్రమణ్యం, గీతాంజలి, జేవన్య, శోరా బత్తుల వెంకటలక్ష్మి, పాండు రంగారావు తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# బుడమేరు ముంపు ప్రాంత వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ గడువును పెంచాలి.

■ ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్.



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత నెల 31వ తారీకు నుంచి రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. కానీ బుడమేరు వరద రావటం గోడ మీరు ముంపు ప్రాంతాల వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇంటింటికి పెన్షన్ల పంపిణీ కష్టంగా మారింది. ఇప్పటికే బుడమేరు ముంపు ప్రభావితం వలన భవానిపురం విద్యాధరపురం గొల్లపూడి కబేలా పాత రాజరాజేశ్వర పేట, రాజరాజేశ్వరి పేట, నందమూరి నగర్, ఇందిరా నాయక్ నగర్, అజిత్ సింగ్ నగర్, పైపుల రోడ్డు, ప్రకాష్ నగర్, శాంతినగర్, వాంబేకాలనీ, ఎల్.బి.ఎస్.నగర్, కుందా వారి కండ్రిక, రాజీవ్ నగర్, ఉడా కాలనీ, నున్న రూరల్ తదితర అనేక ప్రాంతల వృద్ధులు వితంతువులు వికలాంగులు ఇళ్లను సైతం వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోవడం జరిగింది. కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బుడమేరు వరద ముంపు ప్రాంత బాధితులకు పెన్షన్ల పంపిణీ గడువును పూర్తిగా వరద తగ్గేవరకు పొడిగించాలని కుదరని పక్షంలో సదరు బాధితులకు వచ్చే నెలతో కలిపి పెన్షన్లు పంపిణీ చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ.) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ శుక్రవారం ప్రభుత్వానికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మెర్జింగ్ పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్మెంట్ నుంచి మినహాయింపు ఇవ్వండి.

## -నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ, సెప్టెంబర్, 6:(వార్తా ప్రభ ప్రతినిధి)**మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియ గత విద్యా సంవత్సరమే జరిగిందని ఈ పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతులకు సబ్జెక్ట్ టీచర్ల బోధన జరుగుతున్నందున మూడు నాలుగు ఐదు తరగతులు వీలీనం పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే వరకు ఈ పాఠశాలలో పని సర్దుబాటును నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 117 జీవో ఆధారంగా సంవత్సరం క్రితం ఈ పాఠశాలలో కొత్తగా స్టాఫ్ పాటర్న్ ను ఏర్పాటు చేశారని ఈ పాఠశాలలలో కేవలం 20 మంది 30 మంది విద్యార్థులు తగ్గారన్న నెపంతో నాలుగు నుండి ఆరు పోస్టులకు పైన ఉపాధ్యాయులను మిగులు గా చూపించే విధానం సరైనది కాదని దీనికి ఎలాంటి శాస్త్రీయత లేదని అన్నారు .117 జీవో అనంతరం గత సంవత్సరంలో పని సర్దుబాటు చేసిన ఇంతటి గందరగోళం లేకుండా జరిగిందని ఈసారి ఈ విలీన పాఠశాలల్లో తీవ్రమైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందని కాబట్టి ఈ పాఠశాలలో పని సర్దుబాటు నుండి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఒక విధానం నిర్ణయాన్ని గత ప్రభుత్వం తీసుకుని కేవలం సంవత్సరం దాటకముందే ఈ పాఠశాలలో అనేకమంది ఉపాధ్యాయులను మిగులుగా చూపించడం భావ్యం కాదన్నారు. పని సర్దుబాటు కేవలం ఎక్కడైతే ఉపాధ్యాయులు కొరత ఉందో దాన్ని తీర్చడానికి కానీ ఉన్నచోట నుండి కావాలని సర్ప్లస్ గా చూపించే విధానానికి ఎలాంటి శాస్త్రీయత లేదన్నారు. పెనమలూరు మండలం పోరంకి ఉన్నత పాఠశాలలో గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి కేవలం 30 మంది విద్యార్థులు తగ్గటం వలన ఆరుగురు స్కూల్ అసిస్టెంట్లను మిగులుగా చూపించారని ఇప్పటికే నలుగురు ఉపాధ్యాయులను వేరువేరు పాఠశాలలకు పంపించడం జరిగిందని ఈ పాఠశాలలో లాంగ్ లీవ్ లో ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడు ఉంటుండం ద్వారా ఈ పాఠశాలలో ఒకే ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడికి మొత్తం పాఠశాలలో ఆంగ్లం బోధించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, అదేవిధంగా ఇక్కడ ఇద్దరు తెలుగు స్కూల్ అసిస్టెంట్ లో 730 మంది విద్యార్థులకు బోధన చేయటం అసాధ్యమైన పనిగా పేర్కొన్నారు. ఇదే మండలం తాడిగడప ఉన్నత పాఠశాలలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థుల సంఖ్య దాదాపుగా ఒకేరకంగా ఉందని ఈ సంవత్సరం కేవలం 30 మంది విద్యార్థులు తక్కువగా ఉన్నారు అనే నెపంతో నలుగురు స్కూల్ అసిస్టెంట్లను మిగులుగా చూపించారని ఈ పాఠశాలలో ఉన్న పోస్టుల్లో ఇప్పటికే మూడు పోస్టులు క్లియర్ వేకెన్సీ గా ఉన్నాయని ఈ నెలలో సోషల్ అసిస్టెంట్ పదవీ విరమణ చేస్తారని ఇక ఒక సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ మొత్తం విద్యార్థులకు బోధన చేయాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. ఇలాంటి ఉదాహరణలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి అని ఒక చోట ఉపాధ్యాయులను తగ్గించి వేరే చోటకు భర్తీ చేయటం అనే విధానమే సమంజసం కాదని అవసరమైన చోట విద్యా వాలంటీర్లను నియమించి తాత్కాలికంగా అక్కడ కొరతను తీర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయునులకు ఆటల పోటీలు నిర్వహించి, నేడు బహుమతులు పంపిణీ

**గూడూరు, సెప్టెంబర్, 6:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉపాధ్యాయులు



దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల నందు ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి, నేడు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు మరియు శ్రీ సరస్వతి శిశు మందిరం సహకార దర్శి రొటేరియన్ డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) పాల్గొని ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరందరూ కూడా తల్లిదండ్రులను గౌరవించిన విధంగానే గురువుల్ని గౌరవించాలని , మీరందరూ క్రమశిక్షణ తో కూడిన విద్యను గురువుల దగ్గర నుంచి నేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మురళి నాయుడు, సనత్ కుమార్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, ప్రధానాచార్యులు, రంగనాయకులు,ఉపాధ్యాయునులు మరియు విద్యార్థునులు, తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో**

M.V.O.P. No. 232/2020

Between :-
KALYANI KALPANA AND OTHERS .... PETITIONERS
AND
1). BATTULA HEMANTH ... R-1
2). THE NEW INDIA ASSURANCE Co. Ltd., ... R-2
3). KUSAM VENKATA DINESH KUMAR ... R-3
.... RESPONDENTS

To
KUSAM VENKATA DINESH KUMAR, S/o. VENKATA SIVA KUMAR, HINDU, AGE : 20 YEARS, RIDER OF MOTOR CYCLE, D.No. 41-20-7/10, BEACH ROAD, KRISHNA LANKA, VIJAYAWADA, N.T.R. DISTRICT. ... R-3

పై నంబరు పిటీషన్‌లో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని సమన్లు పంపినను, తీసుకొనక కాలయాపన చేస్తున్నందున ఈ నోటీసు ద్వారా మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది. 17-09-2024నకు వాయిదా వేసి యున్నారు. కావున ది. 17-09-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపవలెను. లేని యెడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింప బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**B. సూర్యప్రకాశరావు**
పిటీషనర్ తరపు న్యాయవాది
విజయవాడ. సెల్ : 9849695243
06-09-2024


# అనురాగ్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవము



**హైదరాబాద్, సెప్టెంబర్, 6:(వార్తా ప్రభ ప్రతినిధి)** యెల్లారెడ్డి గూడలో కల అనురాగ్ దివ్యాంగుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవమును ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం 10. 00 గ. లకు డా. ఏ. స్. రావు నగర్ నందు కల కృతుంగ రెస్టారెంట్ కి "అనురాగ్" బందువులు చేరుకున్నారు. డా. రామ్ మరియు శ్రీమతి బిందు లు టీచర్స్ కు పుష్పగుచ్ఛములు బహూకరించి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భముగా శుభాకాంక్షలు తెలిపి



సమావేశానికి ఆహ్వానించారు. తరువాత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమమును ప్రారంభించి, డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటమునకు పూల మాలతో అలంకరించారు. రమా టీచర్ ముందుగా ఉపాధ్యాయ దినో త్సవముసందర్భముగా అందరికి శుభాకాంక్షలు తెలిపి,ఈ రోజు ప్రాముఖ్యతను గురించి తెలిపి నేను అనురాగ్ లో ఒక టీచర్ గా పనిచేస్తున్నందులకు గర్వముగా ఉందని తెలిపారు .అందరు టీచర్స్ తమ



తమ అనుభవాలను గురించి ఈ సందర్భముగా తెలిపారు .తరువాత డా. రామ్, మాట్లాడుతూ తమ "అనురాగ్" పిల్లల పట్ల టీచర్స్ చూపించే శ్రద్ధ మరియు సేవ భావాన్నీ కొనియాడారు. అనంతరము ఉపాధ్యాయ దినోత్సవము సందర్భముగా ఐదు విభాగములలో ఉత్తమ సేవలందించిన ఐదు మంది ఉపాధ్యాయులను సత్కరించారు . అందరు చివరగా తంబోలా తో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు .మధ్యాహ్నము 1.00 గ. లకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మెనూ భోజనమును సిబ్బంది మరియు టీచర్స్ఆనందముగా ఆస్వాదించి తిరిగి అనురాగ్ చేరుకున్నారు. అనురాగ్ లో మధ్యాహ్నము 3.30 ని. లకు శ్రీ రాగి వెంకట్ మరియు శ్రీమతి శివ జ్యోతి లు ఉపాధ్యాయ దినోత్సవము సందర్భముగా అందించిన శాలువాలతో ఉపాధ్యాయులను సత్కరించి, ఇన్డోర్ మొక్కను బహుకరించారు. తదుపరి డా. రామ్ మరియు బిందు అనురాగ్ సిబ్బందికి ప్రత్యేకమయిన బహుమతులను అందచేశారు.

# అగ్రిగోల్డ్ భూముల్లోని జామాయిల్ తోటల్లో జామాయిల్ కర్ర యదేచ్ఛగా అక్రమ రవాణ



**కనిగిరి సెప్టెంబర్ 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లోని గుమ్మలంపాడు, పడమర కట్ట కింద పల్లె, కంబాలదిన్నె తదితర గ్రామాల్లో వందల ఎకరాల భూముల్లో అగ్రిగోల్డ్ వారి జామాయిల్ తోటలు వేపుగా పెరిగాయి. ఆ తోటల్లో జామాయిల్ కర్రను నరికి, అమ్ముకోవడం చట్టరీత్యా నేరం. ఇప్పటికే వేల కోట్ల రూపాయల అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించిన కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రంలో అగ్రిగోల్డ్ భూములను, ఆస్తులను సిఐడి అటాచ్మెంట్ చేసుకున్న విషయం విదితమే. పేద, మధ్య తరగతి వారు రూపాయి, రూపాయి కూడ పెట్టి అగ్రిగోల్డ్ సంస్థలో ఫిక్స్ డిపాజిట్లు చేసి బాండ్లు పొంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులు కోట్ల మంది ఉన్నారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 22 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారు. వారు తమకు న్యాయం చేయాలంటూ ఒకపక్కన న్యాయ పోరాటాలు చేస్తున్నారు. సిఐడి ఆధ్వర్యంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములలోని జామాయిల్ కర్రను అక్రమార్కులు తెగ నరిగి లారీలు, లారీలు అమ్ముకుంటూ కోట్లు గడిస్తున్నారు. అక్రమార్కులు పైసా పెట్టుబడి లేకుండా మంచి ఆదాయం వస్తుండడంతో అడ్డొచ్చిన అధికారులను ప్రసన్నం చేసుకుంటూ అగ్రిగోల్డ్ జామాయిల్ కర్రను తెగ నరికి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇటీవలే అక్రమంగా జామాయిల్ కర్రతో తరలి వెళుతున్న వాహనాన్ని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ తన సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే టిడిపికి చెందిన కీలకమైన నామినేటెడ్ పదవి ఆశిస్తున్న నాయకుని కనుసన్నల్లో ఈ వ్యవహారం అంతా నడుస్తుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమ రవాణా వ్యవహారంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. అగ్రిగోల్డ్ ఆస్తులను కాపాడి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అగ్రిగోల్డ్ బాధితులు వేడుకుంటున్నారు.

# రహదారిపైనే వాహనాల పార్కింగ్ లు

■ రోహిత్ పిల్లల హాస్పిటల్ నిర్వాహకుల ఇష్టారాజ్యం ■ చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు ■ అవస్థలు పడుతున్న పాదాచారులు అటు వాహనదారులు



**తొర్రూర్ సెప్టెంబర్ 6 (వార్తా ప్రభ)**రోహిత్ పిల్లల హాస్పిటల్, ముందు పార్కింగ్ ఏరియా ను తలపించే విధంగా, వెహికల్స్ ఉండడంతో, ఇటు వాహనదారుల అటు పాదాచారులకు దినదిన గండంగా మారింది. రోహిత్ పిల్లల హాస్పిటల్ కు, వెహికల్స్ పార్కింగ్ ప్రదేశం లేకుండా, హాస్పిటల్ నిర్వాహకులు వారి ఇష్టారాజ్యంగా, హాస్పిటల్ నిర్వహిస్తున్న, మున్సిపల్ అధికారులు మాత్రం చూచి చూడనట్టు వ్యవహరించడం విశేషం. పేషంట్ల నుండి వచ్చే డబ్బును దండుకొని ధనార్జన ధ్యేయంగా పనిచేయడమే తప్ప వారికి కల్పించాల్సిన వసతులు పిల్లల హాస్పిటల్ కల్పించకపోవడం, చర్చనీయాంశంగా మారింది. ఈ హాస్పిటల్ ముందు నుండి వెళ్లే మెయిన్ రహదారి చింతలపల్లి గ్రామానికి వెళ్లే రహదారిగా ఉండడం ఈ రహదారికి చుట్టుపక్కల హాస్పిటల్ కు వచ్చే వాళ్ళ వెహికల్స్ ను దారికి అడ్డంగా నిలపడంతో, చింతలపల్లి వెళ్లే గ్రామీణ వాసులకు, చుట్టుపక్కల ఉన్న, కుటుంబాలకు ఇబ్బందిగా మారిపోయింది. అదేవిధంగా, పిల్లలకు వాడే ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్, వ్యర్థ పదార్థాలను, పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో విచ్చలవిడిగా పడేస్తున్నారని, వాటి నుండి, వచ్చే దుర్వాసనకు, చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు అనారోగ్యానికి గురి అవుతున్నామని చెప్పుకొస్తున్నారు. కావున తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ ఈ అంశంపై స్పందించి, రోహిత్ పిల్లల హాస్పిటల్ నిర్వాకులపై తగిన చర్యలు తీసుకొని చింతలపల్లి వెళ్లే వాహనదారులకు పాదాచారులకు చుట్టుపక్కల నివాసం ఉంటున్న కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# బుడమేరు వరద బాధితులను దుప్పట్లు పంపిణీ

## వరద బాధితులకు మరింత అండగా ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బుడమేరు వరద బాధితులకు మరింత అండగా నిలిచేందుకు ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ప్రయత్నిస్తున్నారు. గత ఆరు రోజులుగా నిర్విరామంగా, నిరంతరాయంగా, సుజనా ఫౌండేషన్ సిబ్బంది, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యాలయ సిబ్బంది, వాలంటీర్ల సహకారంతో బాధితులకు అండగా ఉంటూ వారి బాగోగులు చూసుకుంటున్నారు. జమ్మలమడుగు భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు



చిదిపి రాళ్ల ఆదినారాయణ రెడ్డి కూడా పశ్చిమ ప్రజలకు సేవలను అందించడానికి తమ వాలంటీర్లతో రంగంలోకి దిగారు. శుక్రవారం నుంచి పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తూ బాధితులకు అవసరమైన మందులు, నిత్యవసరాలు, దుప్పట్లు, పాల ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. ఉధృతి తగ్గినా కుడా వరద ముంపు కొనసాగుతుండడంతో రాజరాజేశ్వరి పేట, ఊర్మిళా నగర్, జోజీ నగర్, కేఎల్ రావు నగర్, జక్కంపూడి కాలనీ వంటి పలు ప్రాంతాలలో మోకాళ్ళ లోతులో నీరు ప్రవహిస్తుంది. వారందరికీ నిత్యవసరాలను అందించడానికి శాసనసభ్యులు సుజనా చౌదరి, ఆదినారాయణ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.

# ఎంపీపీ పీఎం వనజాక్షి రాజేష్ ను పరామర్శించిన వైసీపీ నాయకులు



**విస్సన్నపేట, సెప్టెంబర్, 6:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ వైరల్ ఫీవర్ పెయింట్స్ తో వారం రోజులుగా వైద్య సేవలు పొందుతూ ఉండటంతో శుక్రవారం మధ్యాహ్నం జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి పరామర్శించారు . ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు సత్యనారాయణరెడ్డి తదితరులు పరామర్శించారు. అనారోగ్య కారణాల వలన మండలంలో తుఫాన్ బాధిత కుటుంబాలను కుటుంబాలను కలవలేక పోతున్నాను అన్నారు.

# దివంగత లయన్ చంద్రశేఖర ప్రసాద్ 26వ వర్ధంతికి ఇంటింటా మొక్క పంపిణీ



**విస్సన్నపేట సెప్టెంబర్, 6:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక దివంగత సీనియర్ లయన్ గుత్తా చంద్రశేఖర ప్రసాద్ (చందు) 26వ వర్ధంతి సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మారమండ తండాలో ఇంటింటా మొక్క నాటుతున్నట్లు లయన్స్ క్లబ్ ఒక ప్రకటన చేసింది. ఏడవ తేదీ శనివారం జరుగు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పీఎంజేఎఫ్ జిల్లా గవర్నర్ 316 డి గద్దె శేషగిరి, లయన్ ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ ఎల్ శివ శంకర్, లయన్స్ జిల్లా అంబాసిడర్స్ ఎన్ టి వెంకటేశ్వరరావు, రీజనల్ చైర్ పర్సన్ రీజియన్ టు రేగళ్ల వెంకటేశ్వర రెడ్డి, మారేమండ గ్రామ సర్పంచ్ లయన్ నందమూరి శ్రీరామచంద్ర, ప్రోగ్రాం కమిటీ చైర్ పర్సన్స్ సిజెడబ్ల్యూకే బాబు, లయన్ కె రవి మోహన్ ఎస్ సునీల్ కుమార్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్యదర్శి జాన్ టైటాన్స్ కోశాధికారి పి కృష్ణ తదితరులు పాల్గొన్ననున్నారని తెలిపారు.

# బీసీ నేత బ్యాటరీ వెంకట్రావు ఇకలేరు



. **విస్సన్నపేట సెప్టెంబర్, 6:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు బ్యాటరీ వెంకట్రావు శివైక్యం సంతకంతో బ్యాటరీ యూజర్స్ సంతాపం తెలిపారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి సెప్టెంబర్ 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని, దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

# వినాయక విగ్రహాలను పెట్టుకునే ప్రదేశాలు పరిశీలించిన సీఐ భీమా నాయక్



**కనిగిరి సెప్టెంబర్ 6 వార్తా ప్రభ** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వినాయక చవితి సందర్భముగా వినాయక విగ్రహాలు పెట్టుకునే ప్రదేశాలను శుక్రవారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. భీమా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు పెట్టుకునే ప్రదేశాలలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని, గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనంలోనూ తగు జాగ్రత్తలు పాటించాలని గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్స్ కు సీఐ భీమా నాయక్ సూచించారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత కరెంటుకు ఉత్తర్వులు ఇవ్వాలి- ఆపస్

**విజయవాడ,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత కరెంటు సప్లై చేసేలా ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ పక్షాన ఎప్పటినుంచో పడుతున్నామని,గత ప్రభుత్వం అనేక సందర్భాలలో ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఎటువంటి కరెంట్ బిల్లులు చెల్లించవద్దని సూచించారని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అయినా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సప్లై చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి జి వి సత్యనారాయణ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఇదే విషయానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత కరెంట్ సప్లై చేయాలని ఈరోజు ప్రభుత్వం ఉత్తర్వులు సంఖ్య 20 తేదీ 05.08.2024 విడుదల చేసిందని గుర్తు చేశారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

నిరంతర పారిశుద్ధ్య చర్యలు చేపట్టి కాలనీలు పరిశుభ్రంగా ఉంచాలి అధికారులను ఆదేశించిన రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థ సారధి.





**విజయవాడసెప్టెంబర్6(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోని 32,52 డివిజన్లలో శుక్రవారం మంత్రి కోలుసు పార్థసారథి పర్యటించి బాధితులకు ఆహారం పాలు పంపిణీ చేశారు.అలాగేఫైర్ ఇంజిన్ నీటితో పరిసరాలను శుభ్రం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ నిరంతరం జరగాలని,కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని,మందులు,ఇతర మెడికల్ కిట్లతో వైద్య బృందాలు సిద్ధంగా ఉండాలని మంత్రి పార్థసారథి వైద్య అధికాలను ఆదేశించారు.బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల కారణంగా కాలనీల్లో పేరుకు పోయిన చెత్తను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు.ఇప్పటికి వరద నీటిలో ఉన్న కాలనీలలో నీటిని బయటకు పంపటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అమరావతి కాలనీ,సుందరమ్మ దిబ్బ,ఊర్మిలా నగర్ ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు ప్రభుత్వం ఆండగా ఉ ంటుందని భరోసానిచ్చారు. భాదితులకు ఆహారం,పాలు, బిస్కెట్స్ మంచి నీరు పంపిణీ చేశారు.

# నాటడం, సంరక్షించటం మనందరి సామాజిక బాధ్యత

## -శాసనసభ్యులు అరికేపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 6 (వార్తాప్రభ)**:వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బొటానికల్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించి, ప్రజలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని,హోలిస్టిక్ హాస్పిటల్ వారి ఆద్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలు పంపీణీ చేయడం చాలా అభినందనీయం అని ప్రతిమల తో పాటు మొక్కలు కూడా పంపిణీ చేయడం అభినందనియం అని,గత కొన్ని సంవత్సారాలుగా హోలిస్టిక్ హాస్పిటల్ వారి ఆద్వర్యంలో మట్టి వినాయకుల పంపీణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన





పాత్ర పోషించడం పట్ల హోలిస్టిక్ హాస్పిటల్ వారి ని ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేకంగా అభినదించారు.మట్టి వినాయకులను పూజించి మన యొుక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని, అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని,మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో హోలిస్టిక్ హాస్పిటల్ యాజమాన్యం ఎం.డి డాక్టర్ రాంచందర్,డాక్టర్ సుబ్బారావు,సునీత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్ పాషా,తిరుపతి రెడ్డి, తిరుపతి,బలరాం యాదవ్, నరేష్,గణపతి,శ్రీనివాస్ చౌదరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు : మంత్రి కొల్లు

## ప్రతి ఒక్కరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే: -ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పులివెందుల ఎమ్మెల్యే జగనరెడ్డి ప్రజలకు సాయం చేయకపోగా సిగ్గులేకుండా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర జగన్ తీరు పై మండిపడ్డారు. గన్నవరం నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలయిన జక్కుల నెక్కలం , ముస్తాబాద, సావారిగూడెం తదితర ప్రాంతాల్లో మంత్రి కొల్లు రవీంద్ర గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తొ కలిసి విస్తృతంగా పర్యటించారు. పడవల పైనా, ట్రాక్టర్ లలో ప్రతి గడపకు వెళ్లి ఆహారం , త్రాగునీరు పంపిణీ పై బాధితుల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరలోనే వరద ప్రభావిత ప్రాంతాలు సాధారణ స్థితికి వస్తాయని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత ఐదు రోజులుగా వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద వచ్చిన నాటి నుండి విజయవాడలో బస్సులో వుంటూ సహాయక చర్యలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. బుడమేరు కు పడిన గండ్ల ను పూడ్చే బాధ్యత లో మంత్రులు లోకేష్ , నిమ్మల ఉన్నారన్నారు . బుడమేరు కు సంబంధించి పలు చోట్ల గండ్లు పడ్డాయని రేపటి కి ఈ గండ్లు పుడ్చే పనులు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. వరద భాదితులు ప్రతి ఒక్కరికీ ఆహారం, మంచినీరు, మెడిసిన్స్ అందచేస్తున్నామని వెల్లడించారు. గత 40 ఏళ్లలో ఎప్పుడు చూడని విధంగా విపత్తు వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తో హెలికాప్టర్లు,ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విజయవాడ కు వచ్చాయని తొందరలోనే సాధారణ స్థితికి వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులను, వరద బాధితులను కూటమి ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు ఇంత సహాయం చేస్తుంటే పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నాడని మానవత్వం లేకుండా విమర్శలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి చెత్త రాజకీయాలు చేస్తున్నాడని లండన్ కి వెళ్తూ విజయవాడ వచ్చి రాజకీయాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆయనను చీత్కరించుకుంటున్నారని అయినా సిగ్గు లేకుండా గేట్లు ఎత్తేశారు అంటూ మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. మీరు గానీ మీ నాయకులు గాను వరద బాధితులకు ఒక్క ముద్ద భోజనం పెట్టరా అని నిలదీశారు. చీప్ రాజకీయాలు చేసే వ్యక్తులను ప్రజలే తరిమి తరిమి కొడతారని ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డికి సిగ్గు తెచ్చుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హితవు పలికారు.అనంతరం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ వరద వచ్చిన మొదటి రోజే గన్నవరం నియోజకవర్గం మొత్తం పర్యటించానని గుర్తుచేశారు. వరదల కారణంగా విజయవాడ రూరల్ ఆంబాపురం గ్రామం మొదటగా వరద ముప్పు కు గురి అయ్యిందని విషయం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకుని స్థానిక సర్పంచ్ సీతయ్య , తెలుగు యువత తో కలసి ముంపు ప్రాంత బాధితులను ఒడ్డు కు చేర్చామని గుర్తు చేశారు. వరద ఉధృతికి కొంతమందిని మాత్రమే ఒడ్డుకు చేర్చగలిగామని ... ఆ రోజు బోట్లు అందుబాటులో లేకపోవటం తో చాలా మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించలేకపోయమని ఆవేదన వ్యక్తం చేసారు. గన్నవరం నియోజకవర్గం లో వరద కారణం గా ప్రాణ నష్టం జరగకపోయినా జక్కుల నెక్కలం, సావారిగూడెం , ముస్తాబాద్ , ఓగిరాల , ఆరుగోలను ప్రాంతాల్లో ఎక్కువ మేర ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. గత నాలుగు రోజులు గా వరద భాదితులకు ఆహారాన్ని అందచేసే బాధ్యత సీఎం చంద్రబాబు తనకు అప్పజెప్పటం జరిగిందని ఆ పనుల్లో విజయవాడ లో వున్నానని అన్నారు. కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు, తెలుగు యువత నియోజక వర్గం లో ఏ ఇబ్బందీ రాకుండా పని చేసారని ప్రశంసించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆహారం అందచేశారని ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు , కార్యకర్తలు , తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో యార్లగడ్డ పర్యటించి బాధితుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రతి ఇంటి తో పాటు చిరు వ్యాపారస్తులకి ఆర్థిక సాయం - ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

■ నిత్యావసర వస్తువుల వాహనాలను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు ■ వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ ■ వారం రోజుల్లో బురద రహిత విజయవాడ ■ ఇళ్లు, రోడ్లు క్లీనింగ్ కాగానే మరమ్మత్తుల కార్యక్రమం ■ వరద తాకిడికి పాడైపోయిన టివి, ఫ్రిడ్జ్, గ్యాస్ పోయ్యిలు ■ వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు ■ బట్టలు, దుస్తుల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరద బాధితులకి అన్నిరకాలుగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారు.వరద ముంపులో మునిగిపోయిన ప్రతి ఇంటికి ఆర్థిక సాయం ప్రకటించటంతోపాటు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులకు కూడా ఆర్థిక సాయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించబోతున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఇప్పటికే బ్యాంకర్స్ తో మాట్లాడినట్లు తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరా శాఖ ఆధ్వర్యంలో వరద భాదితుల సహాయర్థం పంపిణీ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు తరలించే వాహనాలను బి.ఆర్.టి.యస్ రోడ్ ఘంటసాల సంగీత కళాశాల జంక్షన్ వద్ద శుక్రవారం మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెంనాయుడు, కందుల దుర్గేష్, ఎంపి కేశినేని చిన్ని ప్రారంభించారు. అనంతరం ఆ వాహనాలు నగరంలోని పలు డివిజన్స్ లో బాధితులకి పంపిణీ చేసేందుకు బయలుదేరాయి. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ బాధితులకి నెల రోజులకి సరిపడా నిత్యావసర సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిత్యావసర సరుకుల్లో 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, 2 కేజీల ఉల్లిపాయలు, 2 కేజీల బంగాళదుంపలు, లీటరు పామాయిల్ వున్నయన్నారు. 1200 వాహనాల ద్వారా ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ జరిగే విధంగా ఏర్పాట్లు జరిగాయన్నారు. బాధితులకి బట్టలు, దుప్పట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా సహాయక చర్యలకు ఎలాంటి ఇబ్బంది వుండదన్నారు. అధికారులు అందరూ అందుబాటులో వుంటారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు గత ఆరు రోజులుగా అధికారులందరూ 20గంటలు పని చేస్తున్నారని అందుకే బాధితులందరికీ సహాయక చర్యలు త్వరగా అందుతున్నాయన్నారు. వరద తగ్గిన ప్రాంతాల్లో రోడ్లు, ఇండ్లలోని బురద తొలగించేందుకు 300 ఫైరింజన్స్ ఉపయోగించి శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని కార్పెంటర్స్, బైక్ మెకానిక్స్, టివి రిపేర్స్, గ్యాస్ స్టౌ మెకానిక్స్ ను ఇక్కడికి రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాడన్నారు. బురద క్లీనింగ్ పూర్తి అయిన తర్వాత మర్మమత్తుల బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వమే చూస్తుందన్నారు. వరద కారణంగా నీట మునిగిన ఆటోలు, కారులు, బైక్స్ కి ఇన్సూరెన్స్ క్లెయిమ్ పదిరోజుల్లో క్లియర్ చేయాలని చంద్రబాబు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. వరద కారణంగా నష్టపోయిన వ్యాపారస్తులు తిరిగి నిలదొక్కునేందుకు బ్యాంకర్స్ తో మాట్లాడి రుణాలు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారువరద బాధితులను ఆదుకునేందుకు గత ఆరు రోజులుగా విజయవాడలోనే వుంటూ బాధితుల్ని అండగా వుంటూ, వరద కారణంగా నష్టపోయిన ప్రజలు తిరిగి నిలదొక్కుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించి, మృతుల కుటుంబాలకు 50 లక్షలు నష్టపరిహారం అందించాలి- డి.హరినాథ్ డిమాండ్




**విజయవాడ: సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సమావేశంలో పాల్గొని ప్రసంగించిన అఖిల భారతకిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి హరినాథ్ విజయవాడ వరద నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బృందాలు వచ్చి మొక్కుబడి పర్యటనలమినహా జాతీయ విపత్తుగా గుర్తిస్తామని చెప్పలేదని హరినాథ్ విమర్శించారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు కేంద్రాన్ని నిలదీయడంలో వైఫల్యం చెందాయని ఆరోపించారు. బుడమేరులో ప్రభుత్వాల వైఫల్యాల వల్లే ఆక్రమణలు పెరిగిపోయాయని వారికి పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని అధికార పార్టీ కొమ్ము కాయడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని,పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా 30 మందికి పైగా జల సమాధి అయ్యారన్నారు. చనిపోయిన వారికి 50 లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలిఅన్నారు.తెలంగాణ నుండి వచ్చే వర్షపు నీటిని అంచనా వేయడంలో వైఫల్యం చెందారన్నారు.నేటికీ ఇళ్ల చుట్టూ నీరు తగ్గలేదన్నాం ప్రతి కుటుంబానికి కనీసం రెండు లక్షల రూపాయలు తక్షణ సహాయం అందజేయాలన్నారు. బుడమేరు శాశ్వత నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరి, కంద పసుపు, పెసరా మినుము రైతులు తీవ్రంగా దెబ్బ తిన్నారని రెవిన్యూ బృందాలు ఎన్యూమరేషన్ జరిపితక్షణం నష్టపరిహారం అందించాలని, రైతుల పెట్టుబడి కోసం తీసుకున్న ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటు బ్యాంకుల రుణాలు రద్దు చేయాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పదో తేదీన రాస్తారోకో నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా విజయవాడ అలంకార్ సెంటర్లో 10 వతేదీ 11 గంటలకు రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు హరినాథ్ తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర అధ్యక్షత వహించారు. వై కేశవరావు, కృష్ణయ్య ఎలమందారావు, రవీంద్రనాథ్ ,నర్సింగరావు, సింహాద్రి ఝాన్సీ, చిట్టి పాటివెంకటేశ్వర్లు, కొల్లా రాజమోహన్ చుండూరు రంగారావు, మరీదు ప్రసాద్, వెంకట్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పార్థసారధి స్ఫూర్తితో.......

## విజయవాడకు 130 కేజీల బియ్యం, 20 కేజీల కందిపప్పు పంపిణీ చేసిన చాట్రాయి మండలం, చనుబండ గ్రామానికి చెందిన శ్రీ కోదండ రామ ఆటో యూనియన్ సభ్యులు.



**నూజివీడు,సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపుతో చాట్రాయి మండలం, చనుబండ గ్రామం నుండి 130 కేజీల బియ్యం 20 కేజీల కందిపప్పును నూజివీడు పార్టీ ఆఫీసు నుండి విజయవాడ నగరంలో వరద బాధితులకు పంపిణీ నిమిత్తం పంపించారు. లిఅదేవిధంగా నూజివీడు పట్టణంలో నెహ్రూ పేట కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బర్రె ఇళయరాజా, రమేష్, పెర అనుజ్, దర్శి రాజా రామకూరి జీవన్ ముసునూరు గోపీకృష్ణ ఆధ్వర్యంలో 150 మందికి సరిపడ నిత్యవసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ఒక్కొక్క కిట్లో 5 కేజీల బియ్యం,1కేజి పంచదార, 1కేజి ఉల్లిపాయలు,1కేజి సేమ్యా, 1 కేజి వంట నూనె, కలిపి ఒక ప్యాకెట్లో పెట్టి 150 మందికి వరద బాధితులకు పంపిణీ చేశారు. విజయవాడలో ప్రకృతి సృష్టించిన విలయంనకు స్పందించిన మంత్రి పార్థసారథి తన స్వంత నగదుతో వేల మందికి అల్పాహారాన్ని పంపిణీ చేసిన అనంతరం మంత్రి అందించిన స్ఫూర్తితో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు అన్నారు.

# తెలుగులో రాణిస్తున్న గణితోపాధ్యాయుడు "గద్వాల"



**కర్నూలు సెప్టెంబర్,6:(వార్తా ప్రభ ప్రతినిధి)** కర్నూలు జిల్లా, పెద్దకడబూర్ మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న గారు ఆలూరు మండలం, మొలగవల్లి గ్రామ వాస్తవ్యులు.సాధారణ రైతు బిడ్డయైన సోమన్న అన్నావదినల సహకారంతో పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ,కర్నూలులో ఇంజనీరింగ్ పూర్తి చేసి,అనంతరం సమాజంలో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆకర్షితుడై రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్,తెలంగాణలో 2000 సంవత్సరంలో ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు.అనంతరం 610 జి.ఓ పై సొంత జిల్లా కర్నూలుకు వచ్చి ప్రస్తుతం కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్నారు. విద్యార్థి దశలోనే,తెలుగు భాషోపాధ్యాయులు కీ.శే.ఈరన్న సార్ గారి స్ఫూర్తితో మాతృభాష తెలుగు పట్ల ఆశక్తి పెంచుకుని,వారి శిక్షణ లో 9వ తరగతి చదువుతున్నప్పుడే వీరు వ్రాసిన "మానవతా విలువలు" ఆర్టికల్ ఆంధ్రభూమి దిన పత్రికలో ప్రచురితం కావడం విశేషం.అలా గురుదేవుల ఆశీస్సులతో ప్రారంభమైన వారి సాహితీ పయనం అనతి కాల వ్యవధిలో 56 పుస్తకాలు వ్రాసి ముద్రించడానికి శ్రీకారం చుట్టింది."పసి(డి)హృదయాలు" వీరి తొలి పుస్తకం కాగా ,"చిట్టి చిట్టి కమలాలు" సోమన్న గారి 56వ పుస్తకం. ముఖ్యంగా "జిల్లా ఉత్రమ ఉపాధ్యాయ అవార్డు" గ్రహీత కావడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అర్ధ శతాధిక బిరుదులు,పురస్కారాలు అందుకోవడం గమనార్హం.రమారమి 25 ఇతరుల పుస్తకాలకు ముందు మాటలు వ్రాశారు.పద్యాలు,కథలు,గేయాలు మున్నగు తెలుగు ప్రక్రియలలో మూడు వేలుకు పైగా రచనలు చేయడమే కాకుండా "పసి(డి)హృదయాలు" సాహితీ వేదిక ను స్థాపించి ఎందరో వర్ధమాన కవులకు,రచయితలకు ,విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.తను మాత్రమే కాకుండా హెచ్.మురవణి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు విద్యార్థులచే చిన్ని చిన్ని రచనలు చేయించి "చిట్టి చేతులు-గట్టి రాతలు" సంకలనం తేవడం సంచలనం. తెలుగు భాషకు ఆదరణ తరుగుతున్న తరుణంలో "దేశ భాషలందు లెస్సయిన" తెలుగు వెలుగుకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయడం అందరి బాధ్యత అని గుర్తు చేస్తున్నారు గద్వాల సోమన్న.గణితోపాధ్యాయుడైన గద్వాల సోమన్న మాతృభాషపై మమకారంతో తెలుగు భాషోపాధ్యాయులకు ధీటుగా రాణించడం శుభ పరిణామం,స్ఫూర్తిదాయకం.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188